జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 03 అక్టోబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 207 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: షష్ఠి - 10:17:05 వరకు నక్షత్రంమృగశిర - 26:55:46 వరకు కరణంవణిజ - 10:17:05 వరకు, విష్టి - 21:08:34 వరకు పక్షంకృష్ణ యోగంవ్యతీపాత - 18:17:27 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### ఫ్లైదుబాయ్ విమానంపై దాడి ఉగ్రవాద చర్యే..

**వెనకుండి నడిపించిన వారికి భారీ మూల్యం తప్పదు**
**ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తీవ్ర హెచ్చరిక**
**విమానంపై దాడి ఉగ్రవాద చర్యే: యూఏఈ**

న్యూఢిల్లీ, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): ఫ్లైదుబాయ్ విమానం ఘటన వెనుక ఉగ్రవాద చర్యలు ఉన్నాయని, కో-పైలట్‌ను పంపినవారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు వార్నింగ్ ఇచ్చారు. కో-పైలట్ ఇస్లామిక్ తీవ్రవాద భావజాలానికి ప్రేరేపితమయ్యాడని,

మిగతా 2లో..

### ఇన్‌సర్వీస్ టీచర్లకు గుడ్ న్యూస్

**స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల**
**నవంబరు 16 నుంచి ఆన్‌లైన్ పరీక్షలు**
**అక్టోబర్ 7 నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు**

హైదారాబాద్, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రస్తుతం విధుల్లో కొనసాగుతున్న ఇన్ సర్వీస్ టీచర్లకు ముఖ్యమైన అప్డేట్ వచ్చింది. వీరి కోసం ప్రత్యేకంగా నిర్వహించే 'టెట్-2' పరీక్షకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్షకు అర్హులైన టీచర్ల

మిగతా 2లో..

# విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్..

## రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్ల ఏర్పాటు

- డిసెంబర్ 9 నుంచి ప్రభుత్వ స్కూళ్లలో అమలు
- సరికొత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం
- కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం
- నిత్యం 25 లక్షల మందికి పౌష్టికాహార టిఫిన్
- పలు సంస్థలతో సీఎం సమక్షంలో ఒప్పందం



హైదారాబాద్, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని విస్తరించనుంది. డిసెంబర్ 9వ తేదీన అన్ని జిల్లాల్లో సెంట్రల్ కిచెన్స్ సేవలను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ 25 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఉదయం వేళ బలవర్ధకమైన, పరిశుభ్రమైన అల్పాహారం లభిస్తుంది. నవంబర్ 30 నాటికి వంటశాలల నిర్మాణ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఆహార నాణ్యత, పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఈ కిచెన్లను హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానిస్తారు. పిల్లలకు అందించే ఆహారంలో ఉండే క్యాలరీల స్థాయిని ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా రోజువారీగా ట్రాక్ చేస్తారు. స్థానిక ఆహారపు అలవాట్లను గౌరవిస్తూనే సంపూర్ణ పోషకాలతో కూడిన మెనూను ఖరారు చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే బృహత్తర

మిగతా 12లో..

### ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం



హైదారాబాద్, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): గాంధీ మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద ఆయన సమాధికి గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. వారితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా బాపూజీకి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం

మిగతా 12లో..



# జల సంక్షోభం దిశగా రాష్ట్రం!?

- పడిపోయిన భూగర్భ జలాలు
- తాగునీటి సమస్య జటిలం
- తుడిచిపెట్టిన వానాకాలం..
- అడుగంటిన జలాశయాలు

హైదారాబాద్, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): వానాకాలం వెళ్లిపోయింది. కానీ తెలంగాణలో నీటి టెన్షన్ మొదలైంది. ఎల్ నినో ప్రభావంతో ఈసారి వానలు ఆశించినంతగా పడలేదు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో సాధారణంగా పడాల్సిన వానతో పోలిస్తే 17 శాతం లోటు నమోదైంది. 33 జిల్లాల్లో ఏకంగా 18 జిల్లాలు వర్షాభావంలోనే ముగిశాయి. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి.రాష్ట్రం మొత్తానికి లెక్క వేస్తే వాన కొంత పడినట్టే కనిపిస్తుంది. కానీ పల్లెకు వెళ్లి చూస్తే అసలు కథ తెలుస్తుంది. ఒక చోట వాన పడితే, మరోచోట చినుకు కూడా సరిగ్గా పడలేదు. ఒక్క చెట్టు నీడతో అడవి చల్లబడుతుందా అన్న తీరులో కొన్ని ప్రాంతాల్లో పడిన వాన రాష్ట్రం మొత్తం లోటును పూడ్చలేకపోయింది. 2023లో తెలంగాణలో 861 మి.మీ. వర్షం పడింది. అది సాధారణం కంటే 17 శాతం ఎక్కువ. ఇప్పుడు మాత్రం సాధారణ వర్షపాతం కంటే

మిగతా 2లో..



వానలు ఆశించినంతగా పడలేదు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో సాధారణంగా పడాల్సిన వానతో పోలిస్తే 17 శాతం లోటు నమోదైంది. 33 జిల్లాల్లో ఏకంగా 18 జిల్లాలు వర్షాభావంలోనే ముగిశాయి. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి.రాష్ట్రం మొత్తానికి లెక్క వేస్తే వాన కొంత పడినట్టే కనిపిస్తుంది. కానీ పల్లెకు వెళ్లి చూస్తే అసలు కథ తెలుస్తుంది. ఒక చోట వాన పడితే, మరోచోట చినుకు కూడా సరిగ్గా పడలేదు. ఒక్క చెట్టు నీడతో అడవి చల్లబడుతుందా అన్న తీరులో కొన్ని ప్రాంతాల్లో పడిన వాన రాష్ట్రం మొత్తం లోటును పూడ్చలేకపోయింది. 2023లో తెలంగాణలో 861 మి.మీ. వర్షం పడింది. అది సాధారణం కంటే 17 శాతం ఎక్కువ. ఇప్పుడు మాత్రం సాధారణ వర్షపాతం కంటే 17 శాతం లోటు నమోదైంది. రెండేళ్లలోనే వాన లెక్క తలకిందులైంది. ఇక అసలు చిక్కు నీళ్ల దగ్గర మొదలవుతుంది. సెప్టెంబర్ 30 నాటికి కృష్ణా, గోదావరి పరిధిలోని తెలంగాణ రిజర్వాయర్లలో కలిపి సుమారు 503 టీఎంసీల నీరు ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ఈ నిల్వ 835 టీఎంసీలకు పైగా ఉంది. అంటే ఏడాదిలో దాదాపు 331 టీఎంసీల తేడా కనిపిస్తోంది.



### ఆసియా క్రీడల్లో భారత్ కు
# మరో స్వర్ణం..

**44 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మహిళల హాకీ జట్టు**
**ఫైనల్లో చైనాపై 1-0 తేడాతో ఉత్కంఠభరిత విజయం**

న్యూఢిల్లీ, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): భారత మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. ఏళ్ల తరబడి ఊరిస్తున్న ఆసియా గేమ్స్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఏకంగా 44 ఏళ్ల నిరీక్షణకు తెర దించుతూ శుక్రవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడింది. ఈ చారిత్రాత్మక విజయంతో భారత క్రీడా ప్రపంచంలో సంబరాలు అంబరాన్నంటాయి. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో

మిగతా 12లో..

### త్వరలో ఆర్టీసీలో 4,538 పోస్టుల భర్తీ

**ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు**
**మంత్రి పొన్నం కీలక ప్రకటన**

హైదారాబాద్, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. త్వరలోనే ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 4,538 పోస్టులను భర్తీ చేయనున్నట్లు రవాణా

మిగతా 12లో..

### సర్ విచారణ మీ ఇంటి వద్దకే..

**కొత్త మార్గదర్శకాలు జారీచేసిన ఈసి**
**ఓటుకు భద్రత కల్పించేలా నిర్ణయం**

హైదారాబాద్, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): తెలంగాణా రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలను ఇచ్చింది. ఈ మేరకు ఓటర్లకు నష్టం జరగకుండా, ఇబ్బంది కలగకుండా వారి ఓటుకు భద్రత కల్పించేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తాజాగా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,

మిగతా 12లో..



# రాష్ట్రంలో భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు

- కిలోమీటర్‌కు రూ.15 చొప్పున పెంపు
- తొలి 1.6 కిలోమీటర్లకు కనీస ఛార్జీ రూ.30
- పెంచిన ధరలు నేటి నుంచే అమల్లోకి
- లగేజీపై కూడా అదనపు చార్జీలకు అనుమతి
- అధికారికంగా జీవో జారీ చేసిన ప్రభుత్వం

హైదారాబాద్, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): ఆటో డ్రైవర్లకు తెలంగాణ ప్రభుత్వ ఊరట కల్పించింది. ఆటో ఛార్జీలను ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు శుక్రవారం రేవంత్ సర్కార్ అధికారికంగా ఒక జీవో కూడా జారీ చేసింది. ఆటోల కనీస చార్జీని రూ.20 నుంచి రూ.30కి పెంచుతున్నట్లు జీవోలో పొందుపర్చింది. ప్రతీ కిలోమీటర్‌కు రూ.11 నుంచి రూ.14కి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇక టిటెన్షన్ చార్జి 50 పైసల నుంచి 75 పైసలకు పెంచగా.. లగేజీ ఛార్జి 25 పైసల నుంచి 50 పైసలకు పెంచారు. ఇక గరిష్ట లగేజీ పరిమితి 100 కిలోలుగా కొనసాగించారు. ఇక రాత్రి సమయాల్లో ఛార్జీలపై 1.5 రెట్లు కొనసాగించారు. దాదాపు 12 ఏళ్ల తర్వాత ఆటో ఛార్జీలను ప్రభుత్వం సవరించింది.కొత్త ఆటో ఛార్జీల అమలు కోసం మీటర్ల రీసెట్టింగ్‌కు

మిగతా 2లో..



# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన
- సర్ ప్రక్రియలో పారదర్శకత ఉండాలి
- జాబితాను మార్చకుండా నిలిపివేయాలి
- కాక్రోచ్ జనతా పార్టీ కీలక డిమాండ్..!
- ముంబైలో పోటాపోటీ నిరసనలు..
- సీజేపీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ట్' ఆందోళన
- సీఈసీ రాజీనామా డిమాండ్ చేస్తూ సీజేపీ ఆందోళన
- పోటాపోటీ ప్రదర్శనలతో ముంబైలో ఉద్రిక్తత
- భారీగా మోహరించిన పోలీసులు, భద్రతా బలగాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర రాజధాని ముంబయిలో శుక్రవారం కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన జరిగింది. సర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న సీజేపీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే అభిజిత్ దీప్కే నేతృత్వంలోని సీజేపీ పిలుపు మేరకు ముంబయి శివాజీ పార్క్‌లో నిరసనకు వేలాది మంది యువకులు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు తరలివచ్చారు. ఈ ఆందోళనలో గాంధీ కుటుంబానికి చెందిన తుషార్ గాంధీ, ప్రముఖ బాలీవుడ్

మిగతా 12లో..

### సీఈసీని తొలగించాలంటూ
# నిరసనలు

**జంతర్ మంతర్ ఆప్, యూత్ కాంగ్రెస్ నిరసనలు**
**జంతర్ మంతర్ వద్ద ఇంటర్నెట్ సేవలు నిలిపివేత**




న్యూఢిల్లీ, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆప్, యూత్ కాంగ్రెస్, పలు స్టూడెంట్ యూనియన్‌లు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. 'సేవ్ డెమెక్రసీ' పేరుతో చేపట్టిన ఈ ఆందోళనలకు దిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ, యూత్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వెనక్కు తగ్గలేదు. దీనితో జంతర్ మంతర్ వద్దకు చేరుకున్న ఆప్ నేతలు ఆతిశీని, సౌరభ్ భరద్వాజ్‌ను, సుమారు 150 మంది ఆప్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను

మిగతా 2లో..

### మెట్రో, ఆర్టీసీ కామన్ పాస్..

**ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం అధికారికంగా ప్రారంభించిన ప్రభుత్వం**

హైదారాబాద్, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగర పరిధిలోని ప్రయాణీకుల రవాణా అవసరాలను సులభతరం చేసేందుకు తెలంగాణ

మిగతా 2లో..



# సంపాదకీయం

## కాలుష్యానికి కారణమెవరు!?

ఢిల్లీ పేరు చెప్పగానే నేటి కాలంలో టక్కున గుర్తుకు వచ్చేది కాలుష్యం. కొన్ని ఏళ్లుగా ఢిల్లీని శాసిస్తున్నది ఈ కాలుష్య మహమ్మారి. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎప్పుడు చుసిన కాలుచయం విరజిమ్ముతూనే ఉంది. మరి ఈ కాలుష్యం ఇంతలా పెరిగిపోవడానికి కారణమెవరు?. ఎందుకు ఇంతలా రోజురోజుకి పెరుగుతుంది? అంటే దీనికి ఎక్కడా సమాధానం లేకుండా పోయింది. చేతులుకాలాక ఆకులు పట్టుకున్నట్లు.. ఇప్పుడు చర్యలు చేపడితే ఎం లాభం? నిజంగా దీనికి నిజమైన సమాధానం చెప్పలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రతి ఏటా ఢిల్లీ ప్రభుత్వం కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు కొన్ని ప్రకటిస్తుంది. శీతాకాలంలో పాలకులకు ఇది ఒక క్రమం తప్పలేని ఎజెండా. సోమవారం కూడా మళ్ళీ అదే జరిగింది. పలురకాల నిర్మాణాలమీద నిషేధం విధించారు, కార్యాలయ వేళల్లో మార్పుచేర్పులు ప్రకటించారు, ఆఫీసులకు వచ్చిపనిచేసే సిబ్బందిలో సగంమందిని ఇంటినుంచి పనిచేయాలంటున్నారు, నగరం బయట రిజిస్టరయిన వాహనాల నగర ప్రవేశాన్ని అడ్డుకుంటున్నారు, పార్కింగ్ చార్జీలు కూడా పెంచారు. ఈ జాబితాలో ఏవి ఎప్పటినుంచి అమల్లోకి రాబోతున్నాయన్నది అటుంచితే, శీతాకాలం ప్రవేశం వరకూ ఇష్టారాజ్యంగా సాగినవన్నీ, ఇప్పుడు అత్యంత ప్రమాదకరమైనవిగా తోచడం, పరిణమించడం విశేషం. ఇప్పటిచలి తాత్కాలికమేనని, అల్పపీడన ప్రభావం తగ్గితే పరిస్థితిలో కాస్తంత మార్పు రావచ్చని అంటున్నప్పటికీ, కాస్తంత అటూఇటూగా ఈ సంక్షోభం ఏటా ఎదుర్కోక తప్పనిదే. నిర్మాణాలు, కూల్చివేతలమీద పూర్తిస్థాయి నిషేధాన్ని అటుంచితే, ఇప్పటికే అమలులో ఉన్న 'నో ఫ్యూయల్--నో పీయూసీ' విధానాన్ని మరింత కఠినంగా అమలు చేస్తారట. ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నేషన్ కెమెరాలు ఉన్న ఐదువందల పెట్రోల్ బంకుల్లో పాతవాహనాలమీద విరుచుకుపడతారట. రెండున్నర లక్షలవాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయబోతున్నట్టు, ఉన్న ఐదువేల ఎలక్ట్రిక్ బస్సులకు మరో నూటయాభై బస్సులను చేర్చి ప్రజారవాణాను మెరుగుపరచనున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. పార్కింగ్ ఫీజులను భారీగా పెంచితే, ప్రజలు విధిగా ప్రజారవాణావైపు పరుగులు తీస్తారని అది బలంగా నమ్ముతున్నట్టు కనిపిస్తోంది. ప్రజలు నిజంగానే పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు మీదే ఆధారపడితే, ఢిల్లీలో ఉన్న ఆ వ్యవస్థ ఏమాత్రం సరిపోదు. పద్నాలుగువేల బస్సులు అవసరమైన చోట సగం మాత్రమే ఉన్నాయి, నగరంలోని మొత్తం ప్రయాణికుల్లో ఐదుశాతం జనాభాను మాత్రమే మెట్రో తీసుకుపోతోంది. ఇక, వెచ్చదనంకోసం ప్రజలు చెత్తనీ, బొగ్గూకట్టెలూ కాల్చకుండా నిరోధించడానికి తాత్కాలికంగా విద్యుత్ హీటింగ్ స్పాట్‌లు ఏర్పాటు చేస్తే ప్రజలంతా అక్కడికే వెళ్ళి చలికాచుకుంటారని కూడా ప్రభుత్వం నమ్మకం. కాలుష్యకాలం కమ్ముకొచ్చినప్పుడు, బాణాసంచా వినియోగం కూడా ఒక పెద్దసమస్యగా, వివాదంగా మారడం ఏటా ఉన్నదే. టపాసుల వాడకంమీద ఆంక్షలు విధించాలంటూ దాఖలైన పిటిషన్‌మీద సుప్రీంకోర్టు బుధవారం తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, పూర్తి నిషేధానికి తాను అనుకూలం కాదని, అలాగని, రోజంతా కాల్చడానికి ఒప్పుకోనని వ్యాఖ్యానించింది. కొన్ని రకాల టపాసుల తయారీకి కూడా ఇకపై వీలు కలగబోతోంది. దీపావళినాడు బాణాసంచా కాల్చే విషయంలో సుప్రీంకోర్టు వైఖరిలో ఇటీవల పెనుమార్పు వచ్చిన విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఏలుబడిలో ఉన్నంతకాలం ఢిల్లీలో టపాసులమీద నిషేధం అమలైంది. మొదట్లో బేరియం లవణాలు లేని టపాసుల తయారీకి అనుమతించినప్పటికీ, ఆ మినహాయింపు కూడా దుర్వినియోగం కావడంతో పూర్తి నిషేధం అమలైంది. పాలకుల, న్యాయస్థానాల చొరవవల్ల, పెరిగిన కాలుష్యభయం వల్ల ఢిల్లీ వాసుల్లో కూడా టపాసులమీద మోజు తగ్గింది. విపక్షంలో ఉండగా, ఈ నిషేధాన్ని తప్పుబడుతూ వచ్చిన బీజేపీ ఢిల్లీలో తాను అధికారంలోకి రాగానే టపాసులపై సర్వోన్నత న్యాయస్థానంతోనే సరే కానివ్వండని అనిపించుకుంది. పొరుగురాష్ట్రాల్లో పంటవ్యర్థాలను తగలబెట్టడం కూడా ఢిల్లీ కాలుష్యానికి ఒక బలమైన కారణం కనుక, పరిస్థితిలో మార్పు వస్తున్నా ఈ మారు కూడా ఆ ప్రభావాన్ని కాదనలేం. ఇప్పుడు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో అనేకం గతకాలంలోనూ అమలు జరిగినవే. గద్దెమీద ఎవరున్నా ఈ తక్షణ ఉపశమన చర్యలనే మహాద్భుతమైనవిగా అభివర్ణించుకోవడం సహజం. గ్యాస్ చాంబర్‌లాగా తయారైన ఢిల్లీలో వాయురూపంలో ఉన్న విషాన్ని దిగమింగుతున్న సామాన్యులకు ఏటా వచ్చే ఈ ఆపదనుంచి విముక్తి ఎప్పుడో తెలియడం లేదు. అంటే ఈ ప్రశ్నకు సమాధానం దొరకని పరిస్థితి. ఇప్పటికైనా ఓ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటూ కొన్ని కఠినమైన నిర్ణయాలు అమలు చేస్తూ ఢిల్లీలో పేరుకుపోయిన కాలుష్య మహమ్మారిని పారద్రోలవచ్చు. ఆ దిశగా అధికారులు పాలకులు ఆచరణలో పెట్టి ఢిల్లీని కాపాడాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లేదంటే మ్మున్ముందు మరింత ప్రాణాంతకంగా మరోచ్చునని సూచిస్తున్నారు.

# జల సంక్షోభం దిశగా రాష్ట్రం!?



మొదటిపేజీ తరువాయి..

17 శాతం లోటు నమోదైంది. రెండేళ్లలోనే వాన లెక్క తలకిందులైంది. ఇక అసలు చిక్కు నీళ్ల దగ్గర మొదలవుతుంది. సెప్టెంబర్ 30 నాటికి కృష్ణా, గోదావరి పరిధిలోని తెలంగాణ రిజర్వాయర్లలో కలిపి సుమారు 503 టీఎంసీల నీరు ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ఈ నిల్వ 835 టీఎంసీలకు పైగా ఉంది. అంటే ఏడాదిలో దాదాపు 331 టీఎంసీల తేడా కనిపిస్తోంది. కృష్ణా బేసిన్‌లో ఈసారి 323 టీఎంసీలకు పైగా నీరు ఉంది. గత ఏడాది ఇదే సమయానికి 583 టీఎంసీలకు పైగా ఉంది. గోదావరి బేసిన్‌లోనూ ఈసారి సుమారు 180 టీఎంసీలు ఉంటే.. గత ఏడాది 252 టీఎంసీలకు పైగా నిల్వ ఉంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ లెక్కలు చూస్తే నీటి కొరత మరింత స్పష్టంగా కనిపిస్తోంది. శ్రీశైలంలో గతేడాది 153.56 టీఎంసీలు ఉంటే.. ఈసారి 61.65 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. నాగార్జునసాగర్‌లో గతేడాది 174.25 టీఎంసీలు ఉంటే.. ఈసారి 44.89 టీఎంసీలకు పడిపోయింది.తెలంగాణలో దాదాపు 44 వేల చెరువులు ఉన్నాయి. వాటిలో దాదాపు 40 శాతం చెరువులు పావు వంతు కూడా నిండలేదని ప్రభుత్వం తెలిపింది. చెరువు నిండితే బోరుకు ఊపిరి. చెరువు ఎండితే పల్లెకు కష్టం. చెరువు నిండితే ఊరు నిండినట్టే అనే పాత మాట ఇప్పుడు మళ్లీ గుర్తుకొస్తోంది. చెరువుల్లో నీరు లేకపోతే భూగర్భ జలాలు కూడా పెరగవు. సెప్టెంబర్ చివరి నాటికి రాష్ట్రంలో భూగర్భ జలాల సగటు లోతు 11.24 మీటర్లకు చేరింది. నెల మొదట్లో అది 7.52 మీటర్లుగా ఉంది. అంటే నెల రోజుల్లోనే నీటి మట్టం గణనీయంగా దిగింది. బోరు లోతు పెరిగితే మోటారు ఖర్చు పెరుగుతుంది. డీజిల్‌తో నీళ్లు తోడితే రైతు ఖర్చు మరింత పెరుగుతుంది. వాన కోసం ఆకాశం వైపు, నీళ్ల కోసం బోరు వైపు చూస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో సుమారు 123.74 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. గత ఏడాది ఇదే సమయంలో 139.29 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. అంటే దాదాపు 15.55 లక్షల ఎకరాలు తగ్గాయి. వరి సాగు కూడా గత ఏడాదితో పోలిస్తే దాదాపు 18 శాతం తగ్గింది. నీరు పుష్కలంగా ఉండే పంటల నుంచి తక్కువ నీటితో పండే పంటల వైపు వెళ్లాలని రైతులకు సూచిస్తున్నారు. రైతు పరిస్థితి మాత్రం లెక్కల్లో కనిపించినంత తేలిక కాదు. విత్తనం వేసి పంట పెంచాడు. మధ్యలో వాన ముఖం చాటేస్తే పెట్టుబడి పోతుంది. బోరు నీటితో కాపాడాలంటే మరో ఖర్చు. నీరు అందకపోతే దిగుబడి తగ్గుతుంది. పంట చేతికి రాకపోతే రైతు చేతిలో మిగిలేది అప్పే. ఇక తాగునీటి లెక్క కూడా ఇప్పుడు కీలకంగా మారింది. హైదరాబాద్‌కు నీరు అందించే సింగూర్ వంటి వనరులపై ఒత్తిడి పెరుగుతోంది. సరఫరా కొనసాగుతున్నా రాబోయే నెలల్లో నిల్వలు తగ్గితే ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అంటే సమస్య రైతు పొలంలోనే కాదు. ఇంటి కుండ దగ్గర కూడా ఉంది. సాగుకు నీళ్లు కావాలి. పల్లెకు తాగునీరు కావాలి. పట్టణాలకు నీరు కావాలి. నీరు తగ్గినప్పుడు ముందు ఎవరి అవసరం తీరాలి అన్నదే అసలు సవాల్.ఇందుకే ప్రభుత్వం ఇప్పుడు ఆల్‌పార్టీ సమావేశానికి సిద్ధమవుతోంది. ఎల్‌నినో ప్రభావం, వర్షాల లోటు, కరువు పరిస్థితులపై అన్ని పార్టీల సలహాలు తీసుకోనుంది. కేబినెట్ సబ్‌కమిటీ కూడా పరిస్థితిని అధ్యయనం చేయనుంది. కానీ పల్లెకు కావాల్సింది సమావేశాలు కాదు. నీళ్లు. రైతుకు కావాల్సింది మాటలు కాదు. పంటకు నీరు. ఇంటికి కుళాయి వస్తుందన్న నమ్మకం కావాలి. బోరు ఎండిపోతుందేమో అన్న భయం పోవాలి. ముందు జాగ్రత్తే మేలు అన్న తీరులో ఇప్పుడు నీటి లెక్క ముందే వేసుకోవాల్సిన సమయం. వానాకాలం ముగిసింది. రిజర్వాయర్లలో నీళ్లు గత ఏడాదికంటే చాలా తక్కువగా ఉన్నాయి. చెరువుల్లో నిల్వలు తగ్గాయి. భూగర్భ జలాలు దిగుతున్నాయి. సాగు విస్తీర్ణం తగ్గింది. వాన తగ్గింది. నీళ్లు తగ్గాయి. ఇప్పుడు ప్రభుత్వానికి అసలు పరీక్ష మొదలైంది. తెలంగాణలో కరువు తలుపు తడుతోందా అన్న ప్రశ్నకు లెక్కలు మాత్రం గట్టిగానే హెచ్చరిస్తున్నాయి.

మరోవైపు హైదరాబాద్‌లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. గతేడాది సెప్టెంబరులో జిల్లా సగటు 3.57 మీటర్లు ఉండగా, ఈ ఏడాది 10.01 మీటర్లకు పడిపోయింది. మేడ్చల్-మల్కాజిగిరిలో 11.64 మీటర్లు, వికారాబాద్‌లో 11.96 మీటర్లు, రంగారెడ్డిలో 11.74 మీటర్లు, మహబూబ్‌నగర్‌లో 10.51 మీటర్లు, సంగారెడ్డిలో 11.21 మీటర్ల లోతుకు నీటి మట్టం పడిపోయింది . బోర్లు ఇప్పటికే చుక్క నీరు రాకుండా మారుతున్న ప్రాంతాలు ఉన్నాయి . నగరాల్లోనూ, పల్లెల్లోనూ తాగునీటికి తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలు ఆలస్యం కావడం, వర్షపాతం తగ్గడం ఇందుకు ప్రధాన కారణం. రాష్ట్ర సగటు వర్షపాతం 18 శాతం లోటుతో నమోదైంది. నల్గొండ, నిర్మల్, హైదరాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ తదితర 19 జిల్లాల్లో తీవ్ర వర్షపాత లోటు నమోదైంది. ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు అధికంగా అడుగంటాయి. పెద్దపల్లి, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, జగిత్యాల వంటి కొన్ని జిల్లాల్లో మాత్రమే కొంత మెరుగైన పరిస్థితి కనిపిస్తోంది. అయినా మొత్తంగా రాష్ట్ర పరిస్థితి ఆశాజనకంగా లేదు. వాతావరణ శాఖ ప్రకారం ఇకపై పెద్దగా వర్షాలు రావు. అంటే నేలలోకి ఇంకే నీరు మరింత తగ్గుతుంది. అక్టోబరు నుంచి వచ్చే ఏడాది మే నెల వరకు తాగునీటి సమస్య కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. భూగర్భ జలవనరుల శాఖ డైరెక్టర్ కె.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, నీటిని ప్రతి ఒక్కరు బాధ్యతగా, పొదుపుగా వాడుకోవాలి. వృథాను అరికట్టడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని స్పష్టం చేశారు. జలాశయాలు నిండకపోవడం, చెరువులు ఎండిపోవడం, బోర్లు వట్టిపోవడం ఇవన్నీ కలిసి రాష్ట్రంలో తీవ్ర జల సంక్షోభం ముంచుకొస్తోందని, కనుక నీళ్ళను ఇప్పటి నుండే పొదుపుగా వాడాల్సిన అవసరం స్పష్టమవుతోంది. ప్రజలు, ప్రభుత్వం కలిసి నీటి పొదుపు చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది.

## ఫ్లైదుబాయ్ విమానంపై దాడి ఉగ్రవాద చర్యే..

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణికులు సహా విమానాన్ని కూల్చివేయాలనే ఉద్దేశంతో ఉన్నాడని అన్నారు. "అతడ్ని పంపిన వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని ఆయన హెచ్చరించారు. భారత కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై దాడికి బయటి వ్యక్తులు ఆదేశించారా? అనేది దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్న తరుణంలో నెతన్యాహు హెచ్చరికలు వెలువడ్డాయి. "సమయం గడిచేకొద్దీ విషయం మరింత స్పష్టమవుతోంది.. నిందితుడు ఇస్లామిక్ తీవ్రవాద భావజాలాన్ని స్వీకరించాడు.. ప్రయాణికులతో సహా విమానాన్ని కూల్చివేయడానికే అతను వచ్చాడు.. అతడ్ని ఎవరైనా పంపారా? అనేది మేము దర్యాప్తు చేస్తున్నాం.. ఒకవేళ పంపినట్టు తేలితే.. వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. బుధవారం దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానం ఫ్లీ1073లో కో-పైలట్.. కాక్‌పిట్‌లో భారత్‌కు చెందిన కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై ఆయుధం దాడి చేశాడన్న ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. 174 మందితో ప్రయాణిస్తున్న ఆ విమానం.. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ముందే 30 సెకన్ల కన్నా తక్కువ వ్యవధిలోనే 34 వేల ఎత్తు నుంచి నుంచి దాదాపు 14,000 అడుగుల మేర కిందకు పడిపోయింది. ఇదిలా ఉండగా, ఒమాన్ జాతీయుడైన కో-పైలట్ వెనుక ఇరాన్ ఉన్నట్టు అమెరికా, ఇజ్రాయెల్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. పరోక్షంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ హస్తం ఉండొచ్చు అంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే, దీనిపై అధికారికంగా ఎటువంటి సమాచారం ఇప్పటి వరకు రాలేదు. దర్యాప్తు జరుగుతోందని, అదే నిజమైతే ఇరాన్‌పై భారీ దాడులు తప్పవని ఆయన హెచ్చరించారు.

యూఏఈ అధ్యక్ష సలహాదారు అన్వర్ గర్గాష్ సైతం ఈ దాడిని తీవ్రమైన "ఉగ్రవాద చర్య"గా అభివర్ణించారు. ఆ క్లిష్ట సమయంలో భారత పైలట్ స్మిత్ మచ్చార్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, బాధ్యతాయుత ప్రవర్తన వెలకట్టలేనిదని కొనియాడినట్లు న్యూస్18 ఇంగ్లీష్ కథనం పేర్కొంది. తీవ్ర గాయాల పాలైనప్పటికీ పెను ఉగ్ర విలయాన్ని అడ్డుకుని వందలాది ప్రాణాలను కాపాడిన స్మిత్ నిజమైన హీరో అని ఎక్స్ వేదికగా ప్రశంసించారు. ఈ ప్రమాదకర ఘటనపై యూఏఈ న్యాయ విభాగం అధికారికంగా విచారణ ప్రారంభించింది. ముందస్తు ప్రణాళికతోనే దాడి చేశారా, ఏదైనా ఉగ్రవాద ముఠాతో సంబంధాలు ఉన్నాయా అనే అంశాలను నిశితంగా పరిశీలిస్తోంది. దర్యాప్తు కొనసాగుతున్నందున నిరాధార పుకార్లు, కథనాలు ప్రచారం చేయవద్దని అధికారులు ప్రజలను కోరారు. పిట్‌లో జరిగిన పెనుగులాటలో తీవ్ర రక్తస్రావం జరుగుతున్నా స్మిత్ మచ్చార్ డోర్ లాక్ తెరిచి ప్రయాణికులను కాపాడటంతో విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్‌లో సురక్షితంగా దింపగలిగారు. ప్రస్తుతం అబుదాబిలో చికిత్స పొందుతున్న స్మిత్ ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోంది.

## రాష్ట్రంలో భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం 3 నెలల గడువు విధించింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసుకునేలా వెసులుబాటు కల్పించింది. మూడు నెలల్లోగా ఆటో డ్రైవర్లు డిజిటల్ మీటర్లను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఆటో ఛార్జీలను అధికారికంగా ధృవీకరిస్తూ జీవో 46 జారీ చేసింది. ఈ చార్జీలు తక్షణమే అమల్లో వస్తాయని వెల్లడించింది. ఇక ట్రాఫిక్ లేదా ఇతర కారణాల వల్ల ఆటో ఆగినప్పుడు నిమిషానికి 75 పైసలు చొప్పున వెయిటింగ్ ఛార్జీ ఖరారు చేశారు. రాత్రి సమయాల్లో ప్రయాణించేవారు సాధారణ ఛార్జీల కంటే అదనంగా 50 శాతం చెల్లించాల్సి ఉంటుంది. ఇక ప్రయాణికులు ఆటోలో తమ వెంట హ్యాండ్ బ్యాగ్, బ్రీఫ్ కేస్ వంటికి ఉచితంగా తీసుకెళ్లవచ్చు. ఇతర పెద్ద లగేజీలు తీసుకెళ్లాలంటే కిలోమీటర్‌కు 50 పైసలు చొప్పున అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.ఆటోలో తొలి 1.6 కిలోమీటర్లకు కనీస ఛార్జీ రూ.30గా ఫిక్స్ చేశారు. ఆ తర్వాత ప్రతీ అదనపు కిలోమీటర్‌కు రూ.15 చొప్పున ఖరారు చేశారు. ఇక కొత్త ధరలపై ఆటోల్లో ఫేర్ కార్డులను ఏర్పాటు చేయాలని డ్రైవర్లను ప్రభుత్వం ఆదేశించింది. కాగా ఆటో ఛార్జీలను పెంచాలని డ్రైవర్ల సంఘాలు ఇటీవల సమ్మెకు పిలుపునిచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆటోలను నిలిపివేసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దీంతో ప్రభుత్వం దిగొచ్చి ఆటో సంఘాలతో చర్చలు జరిపింది. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడంతో ఆటో డ్రైవర్లు సమ్మెపై వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లకు ఊరట కల్పిస్తూ ఛార్జీలను ప్రభుత్వం పెంచింది. అలాగే డ్రైవర్ల సంక్షేమ కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసే పనిలో ప్రభుత్వం ఉంది. అయితే ఛార్జీల పెంపు వల్ల డ్రైవర్లకు ప్రయోజనం చేకూరనుండగా.. సామాన్యులకు భారమనే చెప్పుకోవచ్చు.



## ఇన్‌సర్వీస్ టీచర్లకు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి..

నుంచి ఈ అక్టోబర్ 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లను స్వీకరించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, టెట్ కమిటీ ఛైర్మన్ నవీన్ నికోలస్ గురువారం (అక్టోబర్ 1న) అధికారిక ప్రకటన విడుదల చేశారు. పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నవంబరు 16 నుంచి 21వ తేదీ వరకు వేర్వేరు విడతల్లో నిర్వహించనున్నారు. ఈ స్పెషల్ టెట్ ఫలితాలను డిసెంబరు 9 నుంచి 11వ తేదీల మధ్య విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో రెగ్యులర్ విధానంలో విధులు నిర్వహిస్తున్న టీచర్లు తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే 2028 ఆగస్టు నాటికి టెట్ ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి అని సుప్రీం కోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలోనే పాఠశాల విద్యాశాఖ ప్రత్యేకంగా ఇన్ సర్వీస్ టీచర్ల కోసం ఈ స్పెషల్ టెట్ పరీక్షను నిర్వహిస్తోంది.

## సీఈసీని తొలగించాలంటూ నిరసనలు

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగింది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా అక్రమంగా ఓటర్లను పెద్ద ఎత్తున తొలగించారంటూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జంతర్ మంతర్ వద్ద యూత్ కాంగ్రెస్, ఆప్ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. దీనితో అనుమతి లేకుండా నిరసనలు చేస్తున్నారంటూ ఢిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్, ఎమ్మెల్యే సంజీవ్ ఝాలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు జంతర్ మంతర్ వద్దకు వెళ్లకుండా ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌ను నార్త్ అవెన్యూ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ, తనను, ఝాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆప్ నేత భరద్వాజ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. తమను అరెస్టు చేసినప్పటికీ, ఆందోళనలు కొనసాగించేందుకు, జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని ఆప్ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఆయన కోరారు. తమ నిరసనలకు అనుమతి లేదని పోలీసులు చెప్పారని, అయితే ప్రజాస్వామ్యంలో తన నిరసనలు చేయడానికి అనుమతి అవసరమా అని ఆయన ప్రశ్నించారు. "సుమారు వారం రోజుల క్రితమే తాము జంతర్ మంతర్ వద్ద నిరసనలకు అనుమతి కోరుతూ పోలీసులకు లేఖ ఇచ్చాం. అయినప్పటికీ వారు అనుమతి ఇవ్వలేదు. అందుకే మా ఆందోళనలను వ్యక్తం చేయడానికి, మా ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటున్నాం" అని సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. జంతర్ మంతర్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారని, అందువల్ల ప్రజలు సమీపంలో తెరచి ఉన్న మెట్రో స్టేషన్లలో ప్రయాణించాలని, వీలైతే నిరసన ప్రదేశానికి నడిచి వెళ్లాలని ఆయన కోరారు. ఆప్, విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు ముందే ప్రకటించిన నేపథ్యంలో, శుక్రవారం పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలోని రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, జంతర్ మంతర్ సహా 12 స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను మూసివేశారు. అంతేకాదు జంతర్ మంతర్ పరిసరాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేశారు. జనపథ్, పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, బారాఖంబా, సేవ్ తీర్థ్, మండి హౌస్, లోక్ కళ్యాణ్ మార్గ్, ఐఎన్ఏ, చావ్రి బజార్, రామకృష్ణ ఆశ్రమ్ మార్గ్, ఢిల్లీ స్టేషన్లను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు మూసివేస్తున్నట్లు డీఎంఆర్‌సీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. అయితే రాజీవ్‌చౌక్, మండి హౌస్, ఢిల్లీ, సెంట్రల్ సెక్రటేరియట్ స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం ఉందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆప్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ , నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా , ఇండియన్ యూత్ కాంగ్రెస్ జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. అయితే ఈ నిరసనలకు ముందుగా పోలీసులు అనుమతి నిరాకరించారు. సున్నితమైన ప్రదేశాల్లో కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. రాకపోకలను నియంత్రించడానికి, అనధికారిక సమావేశాలను నిరోధించడానికి బారికేడ్లు ఏర్పాటు చేశారు.



## మెట్రో, ఆర్టీసీ కామన్ పాస్..

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ప్రయాణించే పౌరుల కోసం హైదరాబాద్ మెట్రో, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) సంయుక్తంగా రూపొందించిన ఒకే ఉమ్మడి పాస్‌ను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఉమ్మడి పాస్ ధరను రూ.400గా నిర్ణయించారు. ఇందులో మెట్రో ప్రయాణ ఛార్జీ కింద రూ.300 , ఆర్టీసీ ప్రయాణ ఛార్జీ కింద రూ.100 వేర్వేరుగా లెక్కించబడతాయి. అలాగే రోజూ ప్రయాణించే వారి కోసం నెలవారీ ఉమ్మడి పాస్‌ను రూ.8,500లకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ నెలవారీ పాస్‌లో మెట్రో వాటా రూ.7,000 కాగా.. ఆర్టీసీ వాటా రూ.1,500గా లెక్కించబడతాయి. ఈ స్మార్ట్ కార్డ్ డిపాజిట్, వినియోగ నిబంధనలకు సంబంధించి స్పష్టమైన




మార్గదర్శకాలను విడుదల చేశారు. ప్రయాణీకులు మొదటిసారి ఈ కార్డును కొనుగోలు చేసేటప్పుడు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ భవిష్యత్తులో ఈ కార్డు అవసరం లేదనుకుని ఆర్టీసీ లేదా మెట్రో యాజమాన్యానికి తిరిగి ఇచ్చేస్తే ఆ రూ.100 డిపాజిట్ సొమ్మును ప్రయాణీకుడికి తిరిగి వాపసు చేస్తారు. ఈ కామన్ పాస్ వినియోగం లిమిట్స్ విషయానికి వస్తేయ.. ఔటర్ రింగ్ రోడ్(రా==) పరిధి లోపల నడిచే అన్న రకాల ఆర్టీసీ సిటీ బస్సులతో పాటు మెట్రో రైళ్లన్నింటిలోనూ ప్రయాణించడానికి ఇది వర్తిస్తుంది. సిటీ సాధారణ, ఆర్టినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే శంషాబాద్ విమానాశ్రయానికి నడిచే ప్రత్యేక ఏసీ బస్సులు అయిన 'పుష్పక్' సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తిందని అధికారులు స్పష్టం చేశారు. ఈ నూతన ఉమ్మడి పాస్ విధానం వల్ల నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడమే కాకుండా ప్రజారవాణా వినియోగం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ నూతన కామన్ పాస్‌ను ఆవిష్కరించారు. ఈ కామన్ పాస్ ఆవిష్కరణ వెనుక ప్రధాన లక్ష్యం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిరాటంకమైన, సులభతరమైన, సమగ్ర ప్రజారవాణా అనుసంధానాన్ని కల్పించడమే. నిత్యం లక్షలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు నగరంలో ప్రయాణాల కోసం బస్సులు, మెట్రో రైళ్లపై ఆధారపడుతుంటారు. ఇప్పటివరకు వేర్వేరుగా టికెట్లు లేదా పాస్‌లు తీసుకోవాల్సి రావడం వల్ల సమయం వృథా అవ్వడంతో పాటు ఇబ్బందులు ఎదురవుతుండేవి. ఈ కొత్త విధానం ద్వారా ప్రయాణీకులు ఒక్క కార్డుతోనే రెండు రవాణా వ్యవస్థల సేవలను వినియోగించుకోవచ్చు. ప్రయాణీకుల సౌకర్యం కోసం ప్రభుత్వం ఈ కామన్ పాస్‌లలో రోజువారీ, నెలవారీ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. రోజువారీ

SREE CHAITANYA
INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Estd. 1997
[APPROVED BY PCI, NEWDELHI & AFFILIATED TO JNTUH, HYDERABAD]

SPOT & B-Category Admissions for B.Pharm,Pharm D & M.Pharm Courses

A few seats are available in B.Pharmacy,Pharm.D & M.Pharmacy. The candidates who have qualified in TGEAPCETB-2026 or passed in 10+2 for B.Pharm/Pharm.D & B.Pharmacy for M.Pharm and not taken admission in any college are informed to attend Spot Admission in the College campus on 06.10.2026 with all Original Certificates and one set of Xerox copies. Last date for submission of B-Category application for B.Pharm., Pharm.D & M.Pharm for 16-10-2026. The admission will be made as per the guidelines of Govt of Telangana & TGEAPCET & TGPGECET-26.

Chairman

LMD COLONY, THIMMAPUR, KARIMNAGAR-505 527, TELANGANA, INDIA.
MOBILE NO's. 9000993702 & 9849072929

SREE CHAITANYA
EDUCATIONAL INSTITUTIONS
Estd. 1997
An ISO 9001:2015 Approved by KVQA International
[Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NAAC]

SPOT ADMISSIONS forM.TECH 2026-267in
SREE CHAITANYA COLLEGE OF ENGINEERING(CHTN1)
SREE CHAITANYA INSTITUTE OF TECH.SCIENCES (CHTS1)

The candidates who want admission M.TECH(CS Power Electronics,AI&DS college "Sree Chaitanya Institute of Technological Sciences" and VLSI & Embedded Systems, Structural Engineering,CSE college "Sree Chaitanya College of Engineering") have qualified in GATE TGPGECET-2026 or passed in qualifying or its equivalent examination, in admission in any college are informed to attend Admission in the College campus on 09.10.2026 with All Original Certificates. The admission will be per the guidelines issued by Telangana State for Higher Education (TGCHE)

Sd/-
CHAIRMAN

LMD COLONY, THIMMAPUR, KARIMNAGAR-505 527, TELANGANA, INDIA.
Contact :9849072929, 9000993701, 9989363663.

# నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేత

ఉదారతను చాటుకున్న యు టర్న్ పాఠశాల విద్యార్థులు





**బోథ్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులలో పాఠశాల దశ నుండే సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో మండలంలోని యూ టర్న్ ప్లే అండ్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ముఖ్యంగా యాజమాన్యం చేపడుతున్న యూ టర్న్ స్మార్ట్ లీడర్ కైండ్ ఇండియాలో భాగంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా యాజమాన్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ పేద పిల్లలకు, నిరుపేద కుటుంబాలకు కావాల్సిన నిత్యావసర వస్తువులను విద్యార్థుల కుటుంబాల నుండి సేకరించినట్లుగా తెలిపారు. వస్తువులతో పాటు ఆర్థిక సహాయంను సైతం సమకూర్చి విద్యార్థులు సేకరించిన వస్తువులతో పాటు వారు అందించిన ఆర్థిక సహాయంతో నిత్యావసర సరుకులను కొనుగోలు చేసి శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలో ఉన్న శిశు గృహ లో ఉన్న చిన్నారులకు కావలసిన వస్తువులను కొనుగోలు చేసి శిశు గృహ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం బంగారు గూడ లో గల పలువురు పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూ టర్న్ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా ప్రతిభ కలిగిన పోలీసులను ప్రోత్సహిస్తాం

- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా
- 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో రామగుండం పోలీసుల సత్తా
- 1 రజతం, 6 కాంస్య పతకాలతో మొత్తం 7 పతకాలు కైవసం



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రోత్సహిస్తూ అవసరమైన సహకారం అందిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 క్లస్టర్--సి పోటీల్లో రామగుండం పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి మొత్తం ఏడు పతకాలు సాధించారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు ఈ పోటీలు నిర్వహించారు. కాళేశ్వరం జోన్--1 తరపున పాల్గొన్న రామగుండం కమిషనరేట్ క్రీడాకారులు టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో ఒక రజతం, ఆరు కాంస్య పతకాలు సాధించి సత్తా చాటారు. కమిషనరేట్ తరఫున మొత్తం 17 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విజేతలను శాలువాలతో సత్కరించి అభినందించారు. టేబుల్ టెన్నిస్ విభాగంలో రామగుండం కమిషనరేట్ క్రీడాకారులు ఐదు కాంస్య పతకాలు సాధించారు. 50 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఏసీపీ ప్రతాప్, డబ్ల్యూపీసీ ఎం.వనిత జోడీ కాంస్య పతకం గెలుచుకుంది. 40 ప్లస్ సింగిల్స్‌లో పీసీ ఎం.ఉదయ్ కిరణ్ (పీసీ--3499), ఓపెన్ ఉమెన్స్ డబుల్స్‌లో డబ్ల్యూపీసీ కె.విజయ, కె.దీప జోడీ పతకాలు సాధించారు. 40 ప్లస్ ఉమెన్స్ డబుల్స్‌లో డబ్ల్యూపీసీ ఎం.వనిత, కె.విజయ (పీసీ--1469), 40 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో పీసీ డి.రాజేందర్ (పీసీ--2952), డబ్ల్యూపీసీ ఎం.వనిత జోడీలు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. బ్యాడ్మింటన్ ఓపెన్ సింగిల్స్ విభాగంలో కె.సురేష్ రజత పతకం సాధించారు. ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో కె.సురేష్, కె.విజయ జోడీ కాంస్య పతకం గెలుచుకుంది. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిరంతరం ఒత్తిడితో పనిచేస్తుంటారని, అలాంటి వారికి క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విధులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపి కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న సిబ్బందిని శాఖ తరఫున ప్రోత్సహిస్తూ అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆర్ఎస్ఐలు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, సభ్యుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ కలెక్టరేట్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 2, (ప్రజాజ్యోతి) :**
కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. యావత్తు దేశాన్ని స్వాతంత్ర్య సంగ్రామంలో సంఘటితం చేసి ముందుండి శాంతి, అహింస మార్గాలలో నడిపించారని అన్నారు. గాంధీజీ జీవితాన్ని అందరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తన జీవితాన్ని మొత్తం భారతదేశ స్వాతంత్ర్యం కొరకు అర్పించారని కలెక్టర్ గుర్తు చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. ప్రతి ఒక్కరు గాంధీజీ చూపిన మార్గంలో పయనించాలని చెప్పారు. సమాజంలోని రుగ్మతల నిర్మూలనలో, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని కలెక్టర్ తెలిపారు.

ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ, భారత స్వాతంత్రం కొరకు శాంతి, అహింసా, సత్యం మార్గాలలో నడుస్తూ, గాంధీజీ తన జీవితాన్ని త్యాగం చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, దేశ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ, గాంధీజీ గొప్పతనాన్ని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్రను వివరించారు. ఈ జయంతి వేడుకలలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమం





**మంచిర్యాలరూరల్, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి) :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాలోని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి, హాజీపూర్ గ్రామపంచాయతీలలో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజారోగ్యం, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు.

గ్రామపంచాయతీ, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ, ఆశా కార్యకర్తలు,మహిళా సంఘాలు, విద్య, పంచాయతీరాజ్ తదితర శాఖల సిబ్బంది పాల్గొని ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడం, చిన్న వయస్సులో గర్భధారణతో తల్లి, శిశువులకు ఆరోగ్య సమస్యలు తలెత్తడం, కుటుంబంలో ఆర్థిక, సామాజిక సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని వివరించారు.బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామంలోని పెద్దలు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, యువత కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.“బాల్య వివాహాలను నిర్మూలిద్దాం.. బాలల భవిష్యత్తును కాపాడుదాం” అనే సందేశంతో ప్రజల్లో చైతన్యం కల్పించాలని నిర్ణయించారు.అదేవిధంగా వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,జీవనశైలి మార్పుల వల్ల వచ్చే వ్యాధులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య చికిత్స పొందాలని సూచించారు.

ఈకార్యక్రమంలో కర్ణమామిడి సర్పంచ్ బొడ్డు భూమేష్, ఉపసర్పంచ్ గడ్డం వెంకటేష్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గాంధేయ స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలి

- మహాత్మా గాంధీ ఆశయాలను ఆచరించాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**మంచిర్యాల, 2, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** గాంధేయ స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలని, మహాత్మా గాంధీ ఆశయాలను ఆచరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు . రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సత్యం, అహింసా మార్గాల్లో నడుస్తూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సహనం, ధర్మం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ, ఆయన చూపిన మార్గంలో ప్రజలకు సేవలందించాలని పోలీసు అధికారులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. ప్రజలకు న్యాయం, భద్రత, సేవలను అందించడంలో పోలీసు సిబ్బంది నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. గాంధేయ స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆర్ఎస్ఐలు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, సభ్యుడు వినోద్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యం, అహింసే గాంధీజీ చూపిన బాట

**గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుక**



**మంచిర్యాల, 2, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీజీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకురాలు ఎస్. సత్యారాణి ఆధ్వర్యంలో, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్--1, యూనిట్--2 సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కార్యక్రమానికి ముందుగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ జీవిత విశేషాలను, దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా గాంధీజీ జీవిత విశేషాలను వివరిస్తూ ఆయన అనుసరించిన సత్యాగ్రహం, అహింసా సిద్ధాంతాలు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ, తన జీవితాంతం సత్యం, అహింసా సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. దక్షిణాఫ్రికాలో భారతీయులపై జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గాంధీజీ, అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక నాయకుడిగా ఎదిగారు. సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి పోరాటాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చారు. ఆయుధాల కంటే సత్యం, అహింస, ప్రజల ఐక్యతతోనే గొప్ప మార్పును సాధించవచ్చని తన కార్యాచరణ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పారన్నారు .గాంధీజీ కేవలం స్వాతంత్ర్య సాధనకే పరిమితం కాకుండా అంటరానితనం నిర్మూలన, గ్రామ స్వరాజ్యం, స్వదేశీ వస్తువుల వినియోగం, పరిశుభ్రత, మతసామరస్యం, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. ఆయన బోధనలు నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు గాంధీజీ ఆశయాలను తమ నిత్యజీవితంలో ఆచరిస్తూ నిజాయితీగా ఉండటం, ఇతరులను గౌరవించడం, వివక్షకు దూరంగా ఉండటం, సమాజ సేవలో భాగస్వాములు కావడం ద్వారా ఆయనకు నిజమైన నివాళులర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొని మహాత్మా గాంధీజీ ఆశయాలను స్మరించుకున్నారు.

# సేవా జ్యోతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలి
- బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ఈ నెల 7న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సేవా జ్యోతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని, నిరంతరాయంగా ప్రజాసేవలో కొనసాగుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో సేవా జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సేవా జ్యోతి కార్యక్రమం అనంతరం వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సభలో ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, వివిధ పథకాల లబ్ధిదారులు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంచిర్యాల కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎనగందుల కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, కార్యక్రమ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు పట్టి కృష్ణ, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, కమ లాకర్ రావు, జిల్లా కార్యదర్శులు వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు సుధీర్ గౌడ్, బీసీ మోర్చా అధ్యక్షుడు ఆకుల అశోక్ వర్ధన్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ప్రేమ్ సింగ్ రాథోడ్, కర్మల జోన్ అధ్యక్షుడు అమీర్ శెట్టి రాజు, సీనియర్ నాయకుడు దేవర్నేని సంజీవరావు, సోషల్ మీడియా కన్వీనర్ జయరాం రావుతో పాటు మండల, పట్టణ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## గాంధీజీ అహింసా మార్గమే ప్రపంచానికి ఆదర్శం

మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ



**బోథ్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సత్య నారాయణ మహాత్మా గాంధీ అహింస మార్గం ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు. అలాగే గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత మార్గంలో మనమందరం నడుచుకోవాలని సూచించారు. రైతులకు, సేవ చేయడమే మా లక్ష్యం గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తాం”అని అన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి, సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డ్ మెంబర్స్ షాకీర్, గిరీష్, కౌసర్, దొరా శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, పన్నాల శేమేందర్ రెడ్డి, సందీప్,బీమా బుచన్న,రవి, అమీరుద్దీన్, జగన్, హాసిఫ్, రాజేశ్వర్, గుణవంతురావ్, మసూద్, జాకీర్, సలీం,అబ్దుల్ అజీమ్, అజ్మత్, పోశెట్టి, గంగాధర్, బుచ్చన్న,రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు...



**బెజ్జూర్, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బెజ్జూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్ గౌరవాధ్యక్షులు రాచకొండ చంద్రశేఖర్ రాష్ట్ర కార్యదర్శి కిరణ్, మిరియాల పెంటయ్య మిర్యాల వెంకటరమణ, శ్రీ రంగనాయక ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగడిపల్లి మహేష్, తంగేడి పల్లి నీలేష్ ఓజ్జల రాజన్న, లింగం పద్మాకర్, నేరెల్లి సంతోష్, సత్యనారాయణ భోగ గోపాల్ భోగ ప్రశాంత్ రాచకొండ ఆదర్శ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయం

జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య



**మంచిర్యాల, 2, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ప్రతి ఒక్కరూ ఆచరించదగినవని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సమావేశ మందిరంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.చంద్రయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాలను అనుసరిస్తూ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. గాంధీజీ అనుసరించిన అహింసా మార్గం, సత్యనిష్ఠ, నిరాడంబర జీవనం, దేశసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత, పారదర్శకత వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టీఐ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

- ఈ నెల 6వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టం--2005 అమలును జిల్లాలో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్న జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా ఇద్దరు ఆర్‌టీఐ కార్యకర్తలను నామినేషన్ పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.

సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ, అమలు ప్రక్రియను మెరుగుపరిచే లక్ష్యంతో జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కమిటీలో ఇద్దరు ఆర్‌టీఐ కార్యకర్తలకు నామినేషన్ రొటేషన్ పద్ధతిలో సభ్యులుగా అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్‌టీఐ కార్యకర్తలు కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ఈ నెల 6వ తేదీలోగా సమర్పించాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులను మంచిర్యాలలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి/జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ)కు వ్యక్తిగతంగా అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్‌టీఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన ఆర్‌టీఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు.

## గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి:అదనపు కలెక్టర్ నర్సింగరావు

★ ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

గద్వాల అక్టోబర్ 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం గద్వాల పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి,జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలోని గాంధీజీ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహాత్మా గాంధీ చూపిన సత్యం,అహింస,శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు,సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన,సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ అధికారులు,సిబ్బంది ప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తూ గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయిజ పట్టణంలో బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి చూడాలి చైర్మన్ సీఎం.సురేష్

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02:
ఐజా పట్టణంలో శుక్రవారం సంత బజారులో,అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం.సురేష్ హాజరై అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల బాలబాలికల విద్య, ఆరోగ్యం,భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని,18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు జరపడం చట్టవిరుద్ధమని





చిన్న వయసులోనే వివాహం చేస్తున్న వారి విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎందుకంటే చిన్న వయసులోనే వివాహం చేయడంతో ఆ బాలికలు అనారోగ్యాల కు గురవుతున్నారు తెలిపారు.ప్రతి బాలబాలికకు విద్యను అందించి,వారి ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు,ప్రజలు సహకరించాలని సూచించారు.వివాహాలను నివారించడం ప్రభుత్వ శాఖలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి వాటిని అడ్డుకోవాలని పిల్లల హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.బాలికలు విద్యను పూర్తిచేసుకుని ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని కోరారు.బాల్య వివాహాలను అరికడతామని, బాలబాలికల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తామని,ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎం. జ్యోతి,7వ వార్డు కౌన్సిలర్ అశ్వ సరోజమ్మ,12 వ వార్డు కౌన్సిలర్ పాగుంట శారద సువర్ణ,17వ వార్డు కౌన్సిలర్ మాల పద్మమ్మ, 18 వ వార్డు కౌన్సిలర్ నర్సమ్మ 1వ వార్డు కౌన్సిలర్ తిరుమలేష్,15వ వార్డు కౌన్సిలర్ సులోచనమ్మ, 2వ వార్డు కౌన్సిలర్ రజాక్,9వ వార్డు కౌన్సిలర్ ఎర్రకలి శివ, 14 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కృష్ణ, 16వ కౌన్సిలర్ మద్దిలేటి,కో–ఆప్షన్ సభ్యులు నాగన్న గౌడ్, మౌలా,పార్టీ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్, రఘు,అశ్వ పెద్దయ్య, మైనర్ బాబు, పూజారి అశోక్, డ్రిప్ శేఖర్, మహేంద్ర,వీరేష్, నాయకులు నరేష్,చంటి, రామకృష్ణ, మాజీ ప్రజాప్రతినిధులు,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,మున్సిపల్ ఆర్పీలు, నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తాండ్రపాడు గ్రామంలో గాంధీజీ 157వ జయంతి

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02:
ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అయిజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడేసాబ్ యాదవ్,గ్రామ సర్పంచ్ మహేశ్వరమ్మ సుధాకర్ గౌడ్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుట్కనూర్ బిందాస్,మేడికొండ సర్పంచ్ అశోక్,వేణి సూపురం సర్పంచ్ జనార్ధన్,ఉప్పల్ క్యాంప్ సర్పంచ్ కిరణ్, నౌరోజి క్యాంప్ సర్పంచ్ వెంకన్న,పులికల్ సర్పంచ్ దేవరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.మహేష్ నాయుడు,మాజీ సర్పంచులు భద్రయ్య, నర్సోజి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాగూర్ కృష్ణ,డాక్టర్ చెన్నయ్య,వార్డు సభ్యులు ప్రకాశం నాగరాజు,సురేష్,గద్దం యేసు,చిన్న తాండ్రపాడు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల రక్షణకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

**- ప్రతి జర్నలిస్టుకూ హెల్త్ కార్డు.. ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి - గాంధీచౌక్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నిరసన**

వనపర్తి, అక్టోబరు 2 (ప్రజాజ్యోతి):
జర్నలిస్టుల రక్షణ, హక్కులు, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని



టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో సమగ్ర అధికారాలతో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ఐజేయూ పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం వనపర్తి గాంధీచౌక్‌లో జిల్లా అధ్యక్షుడు డి.మాధవరావు ఆధ్వర్యంలో, జిల్లా కార్యదర్శి బి.రాజు, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ రాజ్ అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు నిరంతరం పనిచేస్తున్నారని, విధి నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మధుగౌడ్ అన్నారు. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ కీలకమని, జర్నలిస్టులు భయాందోళనలు లేకుండా విధులు నిర్వహించే వాతావరణాన్ని ప్రభుత్వాలు కల్పించాలని కోరారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లోని సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసేందుకు నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.



ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల హామీలను అమలు చేయాలని కోరారు. ఇటీవల అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినప్పటికీ వాటిని హెల్త్ కార్డులతో అనుసంధానం చేయలేదన్నారు. ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు అందించి, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్‌లెస్ వైద్య సేవలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు.

### హక్కులను పరిరక్షించాలి

జిల్లా అధ్యక్షుడు డి.మాధవరావు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం

### నూతన వేజ్‌బోర్డు ఏర్పాటు చేయాలి

జిల్లా కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నూతన వేజ్‌బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, పని పరిస్థితులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు లేదా ఇళ్లు మంజూరు చేయడంతోపాటు హెల్త్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి, ఆర్డీవో సుబ్రహ్మణ్యంకు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాసులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆంజనేయులు సాగర్, కార్యదర్శి నరసింహరాజు, పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్‌రాజ్, కార్యదర్శి అంజి, జిల్లా నాయకులు బాలస్వామి, రాములు, వెంకట్‌గౌడ్, మన్యం, నాకొండ యాదవ్, విజయ్, పికిలి రాము, రవికాంత్, కమల్ రెహ్మాన్, నస్రుద్దీన్, వహీద్, ఫారూఖ్ పటేల్, పరశురాముడు, బాలరాజు, ధనుష్ తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, సుమారు 200 మంది జర్నలిస్టులు హాజరయ్యారు.

# 'పెద్ద కొడుకు'గా అండగా ఉంటా!

**- త్వరలో రూ.240 కోట్లతో సెక్టార్.. యువతకు ఉపాధి అవకాశాలు: ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**- 30 నెలల్లో రూ.100 కోట్ల సంక్షేమ సాయం**

**- సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**

వనపర్తి, అక్టోబరు 2 (ప్రజాజ్యోతి):
వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన 30 నెలల్లో సుమారు రూ.100 కోట్ల విలువైన సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. శుక్రవారం వనపర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి పెద్దకొడుకులా అండగా ఉంటున్నానని, తాను అందిస్తున్న సాయం ఎమ్మెల్యేగా తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల అమలుతో నిరుపేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 32 వేల మందికి రేషన్ కార్డులు అందించామని, సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. విద్యాభివృద్ధికి రూ.600 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని, 500 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్ వంటి ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు త్వరలో రూ.240 కోట్లతో పారిశ్రామిక రంగానికి సంబంధించిన సెక్టార్ ప్రారంభం కానుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం వడ్డీలేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, స్వయం ఉపాధి అవకాశాలు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందన్నారు.

### గత ప్రభుత్వంపై విమర్శలు

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు సంక్షేమం అందలేదని ఎమ్మెల్యే విమర్శించారు. రోడ్ల వెంట లైట్లు, డివైడర్లు, చెరువుకట్టల రివిట్మెంట్ పనులకే పరిమితమైందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్‌ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన మేఘారెడ్డి.. ఆ పార్టీ అంతర్గత పరిస్థితులపై పలువురు నేతలు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. కారు పార్టీ టైర్లు ఊడిపోయాయని, స్టీరింగ్ పాడైందని, ప్రస్తుతం ఆ కారు రోడ్డుపైకి రావడం కష్టమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే అనేక ప్రాజెక్టులు నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు



అందించిన ఘనత ఉందన్నారు. గతంలో నిర్మించిన కాలువలకు బొక్కలు పెట్టిన నాయకులు తామే నీళ్లు తెచ్చినట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎల్నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు, మున్సిపల్ చైర్మన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్‌గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు సర్కారు చేయూత

**– 103 మందికి 206 క్వింటాళ్ల ఉచిత వేరుశనగ విత్తనాలు**

**– మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి, అక్టోబరు 2 (ప్రజాజ్యోతి):
మహిళా రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. శుక్రవారం వనపర్తి మండలానికి చెందిన మహిళా రైతులకు ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో ఉచిత వేరుశనగ విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. మొత్తం 103 మంది మహిళా రైతులకు 206 క్వింటాళ్ల విత్తనాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలను ఉచితంగా అందించడం ద్వారా మహిళా రైతులపై పెట్టుబడి భారం తగ్గుతుందని చెప్పారు. వ్యవసాయ రంగంలో మహిళలు మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల నిర్వహణలో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించడంతోపాటు వివిధ రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీలకు మహిళలను చైర్‌పర్సన్లుగా అవకాశం కల్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, విద్యార్థుల పాఠశాల దుస్తుల కుట్టుపనులను మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. మహిళలు కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా వ్యవసాయం, వ్యాపారం, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కోటి మంది



మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతోపాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవికిరణ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, ఏవో కురుమయ్య, మహిళా రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02:
వడ్డేపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను చైర్మన్ ఎన్.మంజుల ధర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ ఎన్.మంజుల ధర్మ మాట్లాడుతూ, గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. స్వచ్ఛత,సేవాభావం, సామాజిక బాధ్యతతో పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ ఎస్.అశోక్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస,స్వచ్ఛత మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,పట్టణ పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.జయంతి వేడుకల అనంతరం స్వచ్ఛత హీ సేవా–2026' కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు,సిబ్బంది,మెప్మా సిబ్బంది,పట్టణ ప్రజలందరూ స్వచ్ఛ ప్రతిజ్ఞలో పాల్గొని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛతను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఆర్. సారంద,1వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కుర్వ పావని,3వ వార్డు కౌన్సిలర్ శ్రీ వెంకట్రామాన్,8వ వార్డు కౌన్సిలర్ ఎన్.జయశ్రీ, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ నివారణ పై వడ్డేపల్లి మున్సిపాలిటీలో అవగాహన కార్యక్రమం

**ప్లాస్టిక్ సంచులు,కవర్లు వద్దు,బట్ట సంచులే ముద్దు బట్ట సంచుల పంపిణీ**

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02:
అలంపూర్ నియోజకవర్గ వడ్డేపల్లి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఉద్దేశంతో శాంతినగర్ సేవా సమితి ఆధ్వర్యంలో షేక్ అస్లాం షరీఫ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బందికి బట్ట సంచులను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.అశోక్ రెడ్డి మాట్లాడుతూ,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించడం అభినందనీయమని, ప్రజల్లో అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలకు మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ,మున్సిపాలిటీని పరిశుభ్రంగా, పచ్చగా,ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని పారిశుధ్య కార్మికులు, సిబ్బందిని ప్రోత్సహిస్తూ బట్ట సంచులు పంపిణీ చేయడం మంచి సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. శాంతినగర్ సేవా సమితి ఆధ్వర్యంలో షేక్ అస్లాం షరీఫ్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.



## బిజెపి ఆఫీస్‌లో ఘనంగా గాంధీ, శాస్త్రీల జయంతి వేడుకలు



**మిర్యాలగూడ, అక్టోబర్ 02, (ప్రజాజ్యోతి) :** మిర్యాలగూడ పట్టణం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాదినేని శ్రీనివాసరావు అధ్యక్షతన వన్ టౌన్ బిజేపీ అధ్యక్షుడు బంటుగిరి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, వారి మార్గంలో ఈ దేశ పౌరులందరూ నడుస్తూ వారు కలలు కన్న ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బిజెపి జిల్లా కార్యదర్శి చిల్లంచర్ల అభి, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గోనె కవితరెడ్డి, ఓబిసి పట్టణ ఉపాధ్యక్షుడు వెలిజాల కొండలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి



**భువనగిరి,రూరల్ అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** గాంధీ జయంతి సందర్భంగా మన గ్రామ,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మరియు పాలక వర్గం ఆధ్వర్యంలో మన గ్రామం లోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం గ్రామ పంచాయతీ వద్ద గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ సత్యం,మరియు అహింస అనే రెండు బలమైన ఆయుధాలతో గాంధీ మనకు స్వాతంత్రం సాధించిపెట్టారని,ఆయన జీవితం మనకు ఎప్పుడూ సత్యాన్ని పాటించాలని తోటి వారికి సహాయం చేయాలని నేర్పుతుందని, ఆయన ఆశయ సాధన కోసం గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరు దేశాభివృద్ధి కోసం తన వంతు కృషి చేయాలని కోరారు.అనంతరం నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని గ్రామ సమస్యల పై చర్చించారు.ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉపసర్పంచ్ వార్డు, సభ్యులు సింగిల్ విండో డైరెక్టర్ మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డీ సి ఎం డ్రైవర్ మృతి




**మిర్యాలగూడ, అక్టోబర్ 02, (ప్రజాజ్యోతి) :** మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ శివారులో గురువారం రాత్రి నార్కట్‌పల్లి--అద్దంకి రహదారిపై కిష్టాపురం భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు డీసీఎం డ్రైవర్ మృతి చెందిన సంఘటన జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా న్యూజెండ్ల గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి క్రిష్ణారెడ్డి (52) డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన దర్శి నుండి హైదరాబాద్‌కు కరివేపాకు లోడుతో వెళ్తుండగా, భారత్ పెట్రోల్ బంక్ సమీపంలోకి చేరుకున్న సమయంలో ముందుగా వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని వెనుక వైపు నుండి ఢీకొట్టారు. ప్రమాదం తీవ్రతకు డీసీఎం రోడ్డు ఎడమ వైపునకు ఒరిగిపడగా, క్రిష్ణారెడ్డి వాహనంలో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం మరియు దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు ప్రజలు రహదారులపై వాహనాలను అప్రమత్తంగా, జాగ్రత్తగా నడుపుతూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ ఐ కోరారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**– అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు వినతి.. ప్రింట్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో నిరసన**



**మల్లేపల్లి, అక్టోబర్ 2, (ప్రజాజ్యోతి) :** మల్లెపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మల్లేపల్లి మండల ప్రింట్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రింట్ మీడియా రంగంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తగిన పరిష్కారం చూపాలని సభ్యులు కోరారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వినతి సమర్పించారు. జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు, భద్రత, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండే జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాల్సి రావడం బాధాకరమని ప్రింట్ మీడియా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.అనంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టారు. కార్యక్రమంలో మల్లేపల్లి మండల ప్రింట్ మీడియా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం




**దేవరకొండ, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి) :** మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ 16వ వార్డు గాంధీ బజార్‌లో గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వర్కర్లతో కలిసి గాంధీజీ సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీజీ సత్యాగ్రహం, అహింసా మార్గాలతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. గాంధీజీ కలలుగన్న సమానత్వం, సామాజిక న్యాయం, శాంతి, సోదరభావం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేయడం మాత్రమే కాకుండా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ వర్కర్లు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి

**– జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహారావు**



**గరిడేపల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :** బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి,గ్రామాలను బాల్య వివాహ రహిత ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహా రావు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి,కీతవారిగూడెం గ్రామాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వ హించిన గ్రామసభల్లో బాల్య వివాహ రహిత ఆదర్శ గ్రామాలు గా తీర్మానం చేశారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని,వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.బాలల హక్కులు,రక్షణ బాల కార్మిక వ్యవస్థ,బాలలపై వేధింపులు,అనాథ బాలల సంరక్షణ,దత్తత విధానం,మిషన్ వాత్సల్య కార్యక్రమాలపై ప్రజల కు అవగాహన కల్పించారు బాలలకు సంబంధించిన సమస్యలు ఎదురైతే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులు, గ్రామస్థులు,ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. బాలల రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, బొల్లేపల్లి రామనాధం, సూపర్‌వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు జానకి, నాగేశ్వరరావు, జిల్లా బాలల పరి రక్షణ విభాగం సిబ్బంది సాయి త్రిలోక్,వంశీ, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,గ్రామ పెద్దలు, ప్రజాప్రతి నిధులు, తల్లిదండ్రులు, బాలలు పాల్గొన్నారు.

# ఉద్యోగమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చదవాలి

**– 200 మంది అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ – ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం**




**నల్లగొండ అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత సమయాన్ని వృథా చేయకుండా, స్పష్టమైన ప్రణాళికతో కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 200 మంది పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అభ్యర్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 47 రోజుల పాటు శిక్షణ అందించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ.. ప్రతి అభ్యర్థి ఉద్యోగ సాధనే లక్ష్యంగా కృషి, పట్టుదలతో చదవాలని సూచించారు. సరైన ప్రణాళికతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతరం సాధన చేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, సమాజంలోని ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని యువతకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలకు విద్య, వైద్య రంగాల్లో ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గత 12 సంవత్సరాలుగా ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. విద్యావంతులు, మేధావుల ఆకాంక్షలకు అనుగుణంగా ఫౌండేషన్‌ను స్థాపించి, పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్దీపన ఫౌండేషన్ కోఆర్డినేటర్ చెరుకు సతీష్, హైదరాబాద్ ఆర్‌సీ రెడ్డి కోచింగ్ సెంటర్ ఫ్యాకల్టీ వేముల సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాధగోని కొండయ్య, పట్టణ అధ్యక్షుడు లింగాల వెంకన్న, గాజుల సుకన్య, కరుణాకర్ రెడ్డి, కేతేపల్లి మండల అధ్యక్షుడు ఎడ్ల ప్రవీణ్, బొజ్జ సుందర్, యాసారపు వెంకన్న, రాజకొండ సునీల్, ఉద్దీపన పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**– పాత్రికేయుల హక్కులు, సంక్షేమానికి సహకరిస్తా**
**– జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నల్లగొండ అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. పాత్రికేయుల హక్కులు, భద్రత, సంక్షేమానికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

గాంధీ జయంతిని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే--ఐజేయూ నకిరేకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘం నాయకులు పలు డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నూతన మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, పాత్రికేయుల భద్రతకు జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల ద్వారా గతంలో కల్పించిన హక్కులను పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు న్యాయం జరిగేలా కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల హామీ మేరకు నల్లగొండ నగరంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు అందించి, నగదు రహిత వైద్య సేవలు కల్పించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుల వృత్తిపరమైన భద్రతతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు అందజేసిన వినతిపత్రంలోని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. తన పరిధిలో పరిష్కరించగల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ నకిరేకల్ మండల అధ్యక్షుడు బెల్లి సాయి, ప్రధాన కార్యదర్శి గడగోజు రవీంద్రాచారి, ఉపాధ్యక్షుడు తూడి మోహన్, సీనియర్ జిల్లా నాయకులు కందగట్ల శ్రీధర్, రాంబాబు, మాచర్ల రాములు, జర్నలిస్టులు నరసింహ, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, గోపిగోవర్ధన్, నిమ్మల సైదులు, చందు, ప్రభాకర్, నారాయణ, యాదగిరి, నాగరాజు, బంటు రమేష్, విజయ్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి ఊరకుంటల నిర్మాణం అవసరం

**జిల్లా జెయింట్ కమిషనర్ శ్రీనివాస్**





**ఆలేరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :** నీడి సంరక్షణలో భాగంగా ఇంటింటికి ఇంకుడు గుంత కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ప్రతి రైతుకి ఫారం పండు ప్రతి గ్రామానికి ఊరకుంటల నిర్మాణం బోరుబావులకి రీఛార్జ్ నిర్మాణం గ్రామంలో మౌలిక వసతుల కింద కాంపౌండ్ వాల్ అవసరమని జిల్లా జెయింట్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ రాజిపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ కంతి మధు ఆధ్వర్యంలో వి జి పీపీ రెండవ గ్రామసభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ 2026-2027 ఆర్థిక సంవత్సరంలో విబి జి ఆర్ ఏ ఎం గాను 68450 పని దినాలకు గాను 1,05,10,500 లేబర్ బడ్జెట్ గాను గ్రామంలో గుర్తించిన చేపట్టబోయే పనులను గురించి వివరించారు. భవనాల మరమ్మతులకు అంగన్వాడి మహిళా భవనాలు పాఠశాలలో కిచెన్ షెడ్లు మట్టి రోడ్ల నిర్మాణము కల్వర్టుల నిర్మాణము జీవనోపాదుల కింద పశువుల నీటి తొట్లు పశువుల పాకలు పండ్ల తోట పెంపకం, చేపట్టవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఏపీడి నవీన్, ఎంపీఓ అనురాధ, ఏవీఎం ఆదిత్య వర్ధన్, డిటిసి రాజశేఖర్, ఏపీవో నిమ్మల అరుణకుమారి, ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ భార్గవి, ఇన్చార్జి ఈసీ రామచంద్రయ్య, టెక్నికల్ అసిస్టెంట్ మానస, పంచాయతీ కార్యదర్శి సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజాప్రతినిధులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




**ఆలేరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దడిగే రమేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను, ఆయన పాటించిన సత్యం, అహింసా సిద్ధాంతాలను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిరిగిరి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుగుల కుమారస్వామి, కోశాధికారి శ్రావణ్, గౌరవ అధ్యక్షులు జుల శ్రీధర్ గౌరవ సలహాదారులు ఉపేంద్ర చారి, మల్లిగారి శ్రీనివాస్, బీరయ్య,దడిగే అనిల్, శివకుమార్, గుండు మధుసూదన్, బూడిద నరేష్, షేక్ మొహమ్మద్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలి

**ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల డిమాండ్**




**హాలియా, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సుదీర్ఘ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా టి యూ డబ్ల్యూ జె (ఐ జె యు) జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన హాలియా ప్రధాన సెంటర్ గాంధీ బొమ్మ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ... రాత్రింబవళ్లు సమాజ హితం కోసం శ్రమిస్తున్న విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని,ఇళ్ల స్థలాలు కేటాయించాలని,హెల్త్ కార్డులు మంజూరు చేసి ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ,వారికి రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం స్వీకరించిన తహసీల్దార్ స్పందిస్తూ... జర్నలిస్టుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ విలేకరులు, వద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, నామ లింగయ్య, సముద్రాల దామోదర్, మహమ్మద్ కరీం, శ్రీధర్ రెడ్డి, వనమాల కోటేష్, జాన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,రమణ ఫొటోగ్రాఫర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**భువనగిరి,రూరల్ అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** జెతురం తండా గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్,తెలంగాణ గిరిజన సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా,నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం,అహింస స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు.అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో స్వచ్ఛ భారత్-- పరిశుభ్రత,వికసిత్ భారత్--గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ ), తాగునీటి సరఫరా, వి.బి.జి.రామ్ జీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులు,మట్టి రోడ్లు, మహిళా సంఘాల భవనం, గ్రామపంచాయతీ భవనం, కాంపౌండ్ తదితర అభివృద్ధి పనులపై చర్చించారు.గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి ప్రణాళిక రూపొందించి,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామసభలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సక్కుబాయి మోహన్ నాయక్,వార్డ్ సభ్యులు నరేందర్ నాయక్,బద్రు నాయక్,మంజుల బాయి ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ నాయక్,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందల్వాయి సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 2** ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సొసైటీలో ఏ గ్రేడ్ రకం ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ. 2,461, సాధారణ రకం ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ. 2,441 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే కొనుగోలు కేంద్రాన్ని





ప్రారంభించినట్లు చెప్పారు. ఇందల్వాయి, గన్నారం, చంద్రాయన్‌పల్లి, ఇందల్వాయి తండా, తిరంబక్‌పేట్, గండి తండా గ్రామాల రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు ధరకు సొసైటీ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారుతి, డైరెక్టర్లు తాళ్లరాజు మల్‌రెడ్డి, గడ్డం గంగారెడ్డి, నామాల గంగాధర్, సీఈవో శ్రీకాంత్, సిబ్బంది కిషన్, రవి. గ్రామ సర్పంచ్ లోకని గంగమని. ఏ ఈ ఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి) అక్టోబర్. 2.** ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామపంచాయతీ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా విబి జి రామ్ జి ప్లానింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి, నీటి సంరక్షణ పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి వార్డుకు మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊర కుంటల అభివృద్ధి, బోరు బావుల రీచార్జ్ వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే నీటి సంరక్షణ పనులు గ్రామానికి ఎంతో ఉ





పయోగకరంగా ఉంటాయని అన్నారు. విబి జి రామ్ జి కార్యక్రమం పేద ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి అండగా నిలుస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గ్రామ కార్యదర్శి ద్వారా నమోదు చేసి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకట్, వార్డు సభ్యులు సాయిలు, జె. నర్సవ్వ, పి. గంగం భూదేవి, బి. లావణ్య, జి. మమత, కే. మంజుల, డి. గణేష్, పి. రాజేందర్, డి. మహేష్, డి. నికిత, టి. సతీష్, పంచాయతీ కార్యదర్శి జంగం శ్వేత, రాజేశ్వర్, ఏ. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గంగారం తండాలో గ్రామసభ

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 2** ఇందల్వాయి మండలంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా వి.బి.జి. రామ్ జీ ఉపాధి హామీ పనుల పట్టికను గ్రామసభలో వివరించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కారంపై గ్రామసభలో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి వాడకు మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పంట కుంటలు తదితర నీటి సంరక్షణ పనులను చేపట్టే అంశాలపై గ్రామసభలో ఆరా తీశారు. గ్రామంలో నీటి వనరులను సంరక్షించుకోవడంతో





పాటు తాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించుకోవాలని గ్రామస్థులు నిర్ణయించారు. ప్రతి ఇంటికి ప్రతిరోజూ సురక్షితమైన తాగునీరు అందేలా చూసుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని, తాగునీటి సరఫరా వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. గ్రామ తాగునీటి వ్యవస్థను సొంత ఆస్తిగా భావించి సంరక్షించుకోవాలని, నీటి వృథాను అరికట్టి భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడుకోవాలని గ్రామసభలో పిలుపునిచ్చారు.

## గాంధీజీ ఆశయాలే భావితరాలకు మార్గదర్శకం

- సత్యం, అహింస, శాంతి విలువలను ప్రపంచానికి చాటిన మహనీయుడు
- గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పోచారం

**బాన్సువాడ, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):** మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సహనం వంటి విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహాత్మ గాంధీ అని అన్నారు. భారత స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ అనుసరించిన అహింసా మార్గం, ప్రజలను ఏకం చేసిన ఆయన





నాయకత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గం నేటి సమాజానికి ఎంతో ప్రాసంగికమని పోచారం అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన, సామాజిక న్యాయం కలిగిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, స్వచ్ఛత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. గాంధీజీ ఆలోచనలు, ఆదర్శాలు నేటి తరానికే కాకుండా భావితరాలకు కూడా నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్‌పర్సన్ కాసుల విజయ, పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

---

ప్రజాజ్యోతి

# సంగారెడ్డి SANGAREDDY

## జహీరాబాద్ రూరల్ సీఐగా నర్సిములు బాధ్యతలు స్వీకరణ

**రాయికోడ్ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** జహీరాబాద్ గ్రామీణ వలయాధికారిగా (సీఐ) విధులు నిర్వహిస్తున్న జక్కుల హనుమంతు బదిలీ అయ్యారు. జిల్లా పోలీస్ బాస్ ఉత్తర్వుల మేరకు ఆయనను హైదరాబాద్‌కు వేటింగ్‌లో బదిలీ చేసినట్లు తెలిసింది. గత రెండున్నర సంవత్సరాలకు పైగా జహీరాబాద్ రూరల్ పరిధిలో సీఐగా విధులు నిర్వహించిన ఆయన శుక్రవారం బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు.



**కొత్త సీఐగా ఎం.నర్సిములు**

జహీరాబాద్ రూరల్ సీఐగా ఎం. నర్సింలు శుక్రవారం ఉదయం న్యాల్‌కల్ మండలం హద్నూర్ పోలీస్ స్టేషన్‌లోని సీఐ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై జహీరాబాద్ రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సీఐ ఎం.నర్సిములు మాట్లాడుతూ.. రూరల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కొండాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తహసీల్దార్ అశోక్

**కొండాపూర్ ప్రజా జ్యోతి** తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన విధానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీజీకి నివాళులర్పించారు.

## గాంధీజీ ఆశయాలే మార్గదర్శకం

- జోగిపేట కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

**అందోల్, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ అనుసరించిన సత్యం, అహింసా మార్గాలను స్మరించుకుంటూ ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో శాంతి, సామరస్యం, సేవాభావాన్ని పెంపొందించేందుకు గాంధీజీ ఆలోచనలు నేటికీ స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), పట్టణ అధ్యక్షుడు డాకూరు వెంకటేశం, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## వర్షాభావంతో పత్తి దిగుబడి పతనం

- ఎకరానికి 106 కిలోలే దిగుబడి.. రూ. 1.20 లక్షల పెట్టుబడి
- కౌలు రైతులకు తప్పని నష్టాలు.. రాయికోడ్‌ను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్

**రాయికోడ్ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** వర్షాభావ పరిస్థితులతో పత్తి రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. పంట సాగు ప్రారంభంలో వర్షాలు కురవడంతో ఆశలు పెట్టుకున్న రైతులకు ఆ తర్వాత వర్షాలు లేకపోవడంతో నిరాశే మిగిలింది. వర్షాలు లేక పత్తి పంట ఎదుగుదల తగ్గిపోవడంతో దిగుబడి భారీగా పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయికోడు గ్రామానికి చెందిన చితారి బేతయ్య అనే కౌలు రైతు మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశారు. తొలుత వర్షాలు కురవడంతో పంట బాగానే వస్తుందని ఆశించారు. అయితే అనంతరం వర్షాలు లేకపోవడంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతింది. ప్రస్తుతం రెండు రోజులుగా పత్తి ఏరుతున్న బేతయ్య ఇప్పటివరకు ఎకరన్నర పంట నుంచి పత్తిని తీసినట్లు తెలిపారు. ఎకరన్నరలో ఇప్పటివరకు వచ్చిన పత్తి దిగుబడి క్వింటాల్ 60 కిలోల వరకు మాత్రమే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వాపోయారు.



**రూ. 1.20 లక్షల పెట్టుబడి**

మూడు ఎకరాల పత్తి సాగుకు కౌలు ఖర్చుతో కలిపి ఇప్పటివరకు సుమారు రూ. 1.20 లక్షల వరకు పెట్టుబడి పెట్టినట్లు బేతయ్య తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో పాటు భూమి కౌలు కూడా చెల్లించాల్సి వచ్చిందన్నారు. ఇంత పెట్టుబడి పెట్టినప్పటికీ వర్షాలు లేక పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు.

**మండలవ్యాప్తంగా ఇదే పరిస్థితి**

రాయికోడు మండలంలోని అనేక గ్రామాల్లో పత్తి రైతుల పరిస్థితి కూడా ఇలాగే ఉందని రైతులు చెబుతున్నారు. వర్షాలు సకాలంలో పడకపోవడంతో పత్తి పంటలు ఎండిపోయి, కాయలు సరిగా తయారుకాక దిగుబడి తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కౌలు రైతులు కౌలు, సాగు ఖర్చులు రెండింటినీ భరించాల్సి రావడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

**కరువు మండలంగా ప్రకటించాలి**

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాయికోడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికారులు గ్రామాల వారీగా పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కౌలు రైతులను కూడా గుర్తించి వారికి తగిన పరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈసారి పత్తి పంటలో తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం ఆదుకుని, తక్షణమే పంట నష్టం అంచనా వేసి పరిహారం ప్రకటించాలని రైతులు వేడుకుంటున్నారు.

## మనసాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ రామ్‌చందర్‌రెడ్డి, కార్యదర్శి స్వాతి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మనసాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామ్‌చందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వాతి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల్లో ఐక్యత, శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి స్వాతి మాట్లాడుతూ.. గాంధీజీ ఆశయాలు నేటి తరానికి ఎంతో అవసరమని అన్నారు. సత్యం, అహింస, పరిశుభ్రత వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో పాటించాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, అభివృద్ధి చెందిన గ్రామాలను నిర్మించేందుకు




ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివశంకర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ బందయ్య, వార్డు సభ్యులు రామచంద్రయ్య , రామ గౌడ్, నాగేష్, అంగన్వాడి టీచర్లు శ్రీలత, అండాలు డ్వాక్రా మహిళా సంఘల మహిళలు విజయలక్ష్మి, నిర్మలా, ఆశ వర్కర్ లక్ష్మమ్మ, మాజీ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు



**కొండపాక అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):-** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కొండపాక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలోని చిల్డ్రన్స్ పార్కులో శ్రమదానం నిర్వహించారు. కొండపాక గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు పండ్లను పంపిణీ చేశారు. గాంధీజీ చూపిన సేవా, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొండపాక మండల ఇన్‌చార్జి సిద్ధి రాములు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బైరు ప్రణీత్ రెడ్డి, మండల అధ్యక్షులు మంచాల కనకరాములు, కొండపాక గ్రామ శాఖ అధ్యక్షులు జంజిరపు నర్సింలు, గ్రామ ఉపసర్పంచ్, తాజా మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు

**కొండపాక అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):-** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ బాలకృష్ణ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గాంధీజీ అహింస, సత్యం, శాంతి మార్గాలను స్మరించుకున్నారు.



కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు

**తొగుట, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు విజ్ఞప్తి చేశారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఆదేశాల మేరకు తొగుట మండలంలోని బండారుపల్లి గ్రామంలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా జింకని నర్సింలు, ఉపాధ్యక్షునిగా దుల్మిట్ట కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా కోల నాగరాజు గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ నాయకులు పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ



అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మజ్జిగ వెంకట్ రెడ్డి, చిక్కుడు ఉప్పలయ్య, ఎల్లారెడ్డి పేట సర్పంచ్ రాంపురం రమేష్,ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు అమరెందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గంట రవీందర్,సీనియర్ నాయకులు కుంభం బాల్రెడ్డి, కోల యాదగిరి గౌడ్, దేవునూరు పోచయ్య, బండారు రమేష్ గౌడ్, బెజ్జనమైన అనిల్, మిద్దె స్వామి, నవీన్, కనకయ్య, ఆంజనేయులు, లింగంపల్లి స్వామి, కనికి స్వామి, గౌరోళ్ల యాదయ్య, నారాయణ రెడ్డి, నరసింహ రెడ్డి, యాదిరెడ్డి, మల్లాద్రి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత సోలిపేటకు ఘన నివాళులు

● రామలింగారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన దుబ్బాక ఎమ్మెల్యే

**దుబ్బాక ప్రతినిధి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)** దుబ్బాక నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకులు స్వర్గీయ సోలిపేట రామలింగారెడ్డి ఆని, వారి ఆశయాలకు





అనుకూలంగా ప్రతి ఒక్కరు నడవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కీర్తిశేషులు సోలిపేట రామలింగారెడ్డి జయంతి సందర్భంగా చిట్టాపూర్ లో వారి విగ్రహానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి తో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దుబ్బాక నియోజకవర్గంను అభివృద్ధిలో ముందు నిలిపిన ఘనత స్వర్గీయ సోలిపేట రామలింగారెడ్డికి దక్కిందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం లోని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు సోలిపేట అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ నంగునూరు మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**నంగునూరు, అక్టోబర్ 2(ప్రజా జ్యోతి):-** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గాడిపల్లి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. సిద్ధిపేటలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం ఉపాధ్యాయ భవన్‌లో గురు వారం రాత్రి నంగునూరు మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు పొనమల్ల హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నంగునూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పొనమల్ల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పొట్లచెరువు నాగయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వై.రాజిరెడ్డి, సరోజ, జి. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.కనకయ్య, అంబిక, పీరెళ్ల రాజు, కోరమైన రవి ఎన్నికయ్యారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గాడిపల్లి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టిపిటిఎఫ్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి 41 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ పత్రిక సంపాదక వర్గ సభ్యుడు ఎస్.కనకయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉ





పాధ్యాయులకు రావాల్సిన ప్రయోజనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ కామన్ స్కూల్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు పేస్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా పొనమల్ల సత్యకృష్ణ, ఎన్నికల పరిశీలకులుగా జి.జానకి రాములు వ్యవహరించారు. టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, రాజిరెడ్డి, పీరెళ్ల రాజు, విశ్రాంత ఉపాధ్యాయులు పొనమల్ల రాములు, కైరంకొండ తిరుపతి, అంబిక, శివాజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఉపాధ్యాయులు, నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నాగప్ప మృతి పార్టీకి తీరని లోటు

● ఏడుపాయల మాజీ డైరెక్టర్ నాగప్పకు నివాళి ● కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**పాపన్నపేట** పాపన్నపేట మండలంలోని ముద్దాపురం గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఏడుపాయల మాజీ డైరెక్టర్ మాలిస్.నాగప్ప అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి.తిరుపతిరెడ్డి ముద్దాపురం గ్రామానికి వెళ్లి నాగప్ప భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. మాలిస్ నాగప్ప పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో ఏడుపాయల మాజీ చైర్మన్లు సాతెల్లి. బాలగౌడ్, పట్లోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి, పాపన్నపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు వడ్ల కుబేరుడు, సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ లు లింగారెడ్డి,శ్రీనాథ్ రావు, ఏడుపాయల మాజీ డైరెక్టర్లు ఆంటోనీ, ప్రభుగౌడ్, గౌరీశంకర్,శ్రీనివాస్ రావు, మంద నాగయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గయ్య, బాబాగౌడ్, అనిల్‌రెడ్డి,బీసా గోపాల్, వినయ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యంరెడ్డి, నాయకులు చంద్రమోహన్‌గౌడ్, కిరణ్‌గౌడ్, గంజి నవీన్, నైముద్దీన్, తలారి సంతోష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.















## మత్తు రహిత భారతాన్ని నిర్మిద్దాం

● బాలల రక్షణ మనందరి బాధ్యత ● బాల్య వివాహాలను నిర్మూలిద్దాం ● బాలల పరిరక్షణ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్

**దుబ్బాక ప్రతినిధి , అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి )** బాల్య వివాహాల ను నిర్మూలించి,బాలల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి ,గ్రామాన్ని మత్తు రహిత గ్రామంగా తీర్చి దిద్దాలని బాలల పరిరక్షణ ప్రతినిదీ బాయికాడి లక్ష్మణ్ ఆన్నారు.శుక్రవారం రోజున దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుండెల వజ్రవ్వ రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామసభలో









బాలల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, మత్తు పదార్థాల నివారణ మరియు గ్రామ స్థాయిలో బాలల రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ... బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో బాలలపై జరిగే వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలను గుర్తించి అరికట్టేందుకు ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. బాల్య వివాహానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని కోరారు. అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కుటుంబాలు మరియు గ్రామాలు మత్తు రహితంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. “మత్తు రహిత భారతాన్ని నిర్మిద్దాం” అనే లక్ష్యంతో పిల్లలు, యువతలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నషాముక్త్ భారత్ ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రామసభలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, యువజన సంఘ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు గ్రామస్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమాజాన్ని మత్తు రహితంగా మార్చేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ప్రతి గ్రామంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ (ఎజూజ)లను ఏర్పాటు చేసి, గ్రామంలోని పిల్లల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం మరియు రక్షణకు సంబంధించిన అంశాలపై ఎజూజ ద్వారా నిరంతరం అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు “బాలల రక్షణ మనందరి బాధ్యత -- బాల్య వివాహాలను నిర్మూలిద్దాం -- మత్తు రహిత భారతాన్ని నిర్మిద్దాం -- ప్రతి గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేద్దాం” అనే సందేశంతో బాలల రక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాలరాజు, ఉప సర్పంచ్ బందారి రాంచంద్రం, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ స్ఫూర్తిని రగిలించిన జాతిపిత “ గాంధీ “

● గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం ● శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడు గాంధీ

● గాంధీ విగ్రహానికి పూలమాలు వేసిన కాంగ్రెస్ నేతలు

**దుబ్బాక, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)** సత్యాగ్రహం అహింస మార్గాలతో ప్రపంచానికే శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ ఆని దుబ్బాక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు గారి రామచంద్ర రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి లు అన్నారు. శుక్రవారం రోజున గాంధీ జయంతి సందర్భంగా దుబ్బాక పట్టణంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్ముడి ఆశయాలను స్మరించుకుంటూ వారు మాట్లాడుతూ....రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సత్యం, శాంతి, అహింస అనే ఆయుధాలతో ఎదిరించిన మహాత్ముడు.స్వాతంత్ర్య ఉద్యమంలో యావత్ జాతిని ఏకతాటిపైకి తెచ్చి, భారతీయుల్లో స్వేచ్ఛా స్ఫూర్తిని రగిలించిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు.సత్యాగ్రహం, అహింసా మార్గాలతో ప్రపంచానికే శాంతి సందేశాన్ని అందించిన ఆ మహనీయుడి జీవితం, ఆయన చూపిన మార్గం తరతరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ



నరేష్ , కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు తునికి సురేష్, శ్రీరామ్ సరస్వతీ - నరేందర్, ఐరేని అఖిల - సాయి తేజ గౌడ్ అనంతుల భాగ్యమ్మ - శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆకుల భరత్, మట్ట కిషన్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్ల స్వామి , గడీల జనార్దన్ రెడ్డి , ఆకుల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు ఆలేటి సరోజన ,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ బురాని శ్రీకాంత్ , దుబ్బాక మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ కడవెరుగు గోపి , నాయకులు వడిచెర్ల వెంకటేష్, దాసారం లక్ష్మి , స్వామి రెడ్డి , వెంకట్ రెడ్డి , మల్లు గారి అనిల్ రెడ్డి, డిపి రాములు ,అస రాజేష్ , గంభీర్పూర్ నర్సింలు , దత్తం స్వామి, తదితరులు పాల్గొన్నారు.







## సత్యాగ్రహం, అహింసతో స్వాతంత్ర్య పోరాటానికి గాంధీజీ స్ఫూర్తి





జంపన ప్రతాప్

**బోయిన్‌పల్లి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :** సత్యాగ్రహం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలకులను ఎదురించి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా న్యూ బోయిన్‌పల్లి బాపూజీనగర్ నేషనల్ హట్స్ యూనియన్ బస్తీలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. ప్రజలు స్వదేశీ వస్తువులను వినియోగించాలని, అన్యాయానికి వ్యతిరేకంగా సహాయ నిరాకరణ ఉద్యమం చేపట్టి, దురాచారాల నిర్మూలన కోసం పోరాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. కార్యక్రమంలో రాందాస్, దుర్గయ్య, కొమురయ్య, సాయిబాబా యాదవ్, వాసు గౌడ్, బండి శ్రీనివాస్, రాజు, నర్సింహ, కరణ్ సింగ్, శ్రీకాంత్, అజిత్ కళ్యాణ్, రాములు, యాదగిరి, హరి, వెంకట్, మురళి, కృష్ణ, ముఖేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు నేటికీ ఆదర్శం - ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 2(ప్రజా జ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్‌తో కలిసి బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సహనం మార్గాలతో ప్రపంచానికి గాంధీజీ స్ఫూర్తినిచ్చారని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోవాలి

ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియలో అర్హులైన గ్రాడ్యుయేట్లు, యువత ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకుని తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరు నమోదుకు సాధారణంగా అర్హత కలిగిన వ్యక్తి సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండటంతో పాటు, అర్హత తేదీకి కనీసం మూడు సంవత్సరాల ముందు గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. ఇందుకోసం ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారం-18 ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.

## ఓల్డ్ బోయిన్‌పల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి




- గాంధీజీ ఆశయాలను ఆచరించాలి: ముద్దం నర్సింహ యాదవ్

**ఓల్డ్ బోయిన్‌పల్లి, అక్టోబర్ 2. (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ అనుసరించిన అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించడంతో పాటు అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ హరినాథ్, మట్టి శీను, పిట్ల రాజు, రాజు గౌడ్, గుడి రాజు, పోచయ్య, ఐలేష్, ప్రవీణ్, చాకలి వెంకటేష్, ఉదయ్, భిక్షపతి, సంతోషి, సునంద, దుర్గ, కమల, కొండమ్మ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ మార్గం అందరికీ ఆదర్శం

మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్




**పరిగి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ చూపిన మార్గం, ఆయన అనుసరించిన సిద్ధాంతాలు నేటి సమాజానికి ఆదర్శప్రాయమని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గాంధీ చౌక్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం గాంధీ జయంతిని భక్తిశ్రద్ధలతో, సర్వమత ప్రార్థనల మధ్య నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు.

కేవలం ఉత్సవాల నిర్వహణకే పరిమితం కాకుండా గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్యం, అహింస, సేవా భావం వంటి గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించడం ద్వారా దేశభక్తి విలువలు పెంపొందుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ మూలవత్ హనుమంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, లాల్ కృష్ణ ప్రసాద్, కౌన్సిలర్లు యూసుఫ్, బాలరాజు, ఆరిఫ్ పటేల్, చంద్రయ్య, బాదం అఖిల శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు ఆనంఆంజనేయులు, అక్బర్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేఖ రెడ్డి, అబ్దుల్ గని తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





- గ్రామసభల్లో అభివృద్ధి పనులకు తీర్మానాలు
- పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచులు, అధికారులు

**బషీరాబాద్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం వారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బద్లాపూర్ నవనీత శేఖర్, బద్లాపూర్ తండా ప్రకాష్, కాశీంపూర్ హరిత రాఘవేందర్ ఎనర్జీ అధికారి శారద, మల్కన్‌గిరి ఎంపీడీవో సంపత్ కుమార్ నగేష్, చిన్నగొట్టిగ సావిత్రమ్మ వెంకటయ్య, బోజ్యా నాయక్ తండా శాంతి గోపాల్ నవాంద్గి శ్రీకాంత్ తదితర గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభల్లో గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి తీర్మానాలు చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టాల్సిన పనులకు సంబంధించి తీర్మానాలు చేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని పలువురు సర్పంచులు పేర్కొన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు వారానికి ఒక రోజు శ్రమదానం ద్వారా పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

గాంధీజీ చూపిన సత్యం, అహింస, పరిశుభ్రత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల కార్యదర్శులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు మహిళలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహణ




**పరిగి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ జయంతి మరియు ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పరిగి సబ్‌జైలులో శుక్రవారం జైలు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శిల్ప ముఖ్య అతిథిగా హాజరుకాగా, పరిగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండల్‌రెడ్డి, జిల్లా న్యాయ సేవా సంస్థ డిఫెన్స్ కౌన్సెల్ వెంకటేష్, రాము, పరిగి కోర్టు లీగల్ న్యాయవాది గౌస్ పాషా, పరిగి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భక్తకుమార్ తదితరులు పాల్గొన్నారు.

> ఖైదీల సంస్కరణలు, పునరావాసానికి ప్రత్యేక చర్యలు: జైలు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్

ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ జైళ్లలో ఖైదీల సంస్కరణలు, పునరావాసం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఖైదీలకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు నిరక్షరాస్యులకు విద్యాబోధన, బ్యాంకు ఖాతాలు లేనివారికి ఖాతాల ప్రారంభం, ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా న్యాయ సహాయం, బెయిల్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే శారీరక దృఢత్వం కోసం పీటీ, పరేడ్, యోగా కార్యక్రమాలు, వారానికి రెండుసార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మానసిక ఉల్లాసం కోసం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి శిల్ప మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.

పుట్టుకతో ఎవరూ నేరస్తులు కారని, పరిసర పరిస్థితులు అలాగే చెడు స్నేహాలు కొందరిని తప్పుదారిలో నడిపిస్తాయని అన్నారు. మంచి వ్యక్తులతో స్నేహం మంచికి, చెడు వ్యక్తులతో స్నేహం చెడుకు దారితీస్తుందని అన్నారు. "తన కోపమే తనకు శత్రువు, తన శాంతమే తనకు రక్ష" అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ఓర్పు, సహనంతో వ్యవహరించాలని సూచించారు. క్షణికావేశంలో జరిగే చిన్న తప్పులు జీవితాలను ప్రభావితం చేస్తాయని, చేసిన పొరపాట్లను పునరావృతం చేయకుండా సన్మార్గంలో నడవాలని హితవు పలికారు. నేరాల వల్ల కుటుంబ సభ్యులు కూడా మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించి ప్రభుత్వ న్యాయవాదులను నియమిస్తున్నట్లు వివరించారు.

అనంతరం ఖైదీలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ వార్డర్ సుధాకర్, వార్డర్లు రాజు, నరేష్, హరికృష్ణ, విద్యా వాలంటీర్ చుక్కాని బాబు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ, శాస్త్రి ఆశయాలు ఆదర్శప్రాయం




- విద్యార్థుల్లో శాంతి, సహనం, అహింస వంటి విలువలు పెంపొందించాలి : పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్

**పరిగి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** పరిగి పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం పరిగి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే శాంతి, సహనం, అహింస వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తుకు పునాది పడుతుందని, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పరిగి బాలసదనంలోని విద్యార్థులకు పండ్లు, పెన్నులు, ఇతర విద్యా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల అభివృద్ధి అధికారి హరిప్రియ రెడ్డి, పరిగి మండల విద్యాధికారి అంజయ్య, దోమ మండల విద్యాధికారి వెంకట్, ప్రధానోపాధ్యాయులు ఎం. గోపాల్, సుభాష్, లాల్యా నాయక్, కృష్ణారెడ్డి, పిఆర్టియు పరిగి మండల శాఖ అధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి. మనోహర్, గౌరవ అధ్యక్షులు ఉస్మాన్ అలీ, పూడూరు మండల శాఖ అధ్యక్షులు ఈ. అంజిలయ్య, దోమ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సింగ్, కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షులు శ్యామ్ సుందర్, బొంరాస్‌పేట్ మండల ప్రధాన కార్యదర్శి శశిధర్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు, సంఘం ప్రాథమిక సభ్యులు, సంఘ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాఫీజ్ పేట్ డివిజన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

హాఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి) :** సేవా సంకల్ప్ అభియాన్ - 2026 కార్యక్రమంలో భాగంగా,జాతిపిత మహాత్మా గాంధీ గారి 158వ జయంతి సందర్భంగా,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో, హాఫీజ్ పేట్ డివిజన్, హాఫీజ్ పేట్ గ్రామం శివాలయంలో,స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం స్థానిక పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కరించి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు సజ్జ కోటేశ్వర రావు,శ్రీధర్ రావు,బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆళ్ల వరప్రసాద్,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నాయకులు సుభాష్ గౌడ్,నాగేష్,హర్షిత్, బాలు,ఇతరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి

మహాత్ముని జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన మహేష్ రెడ్డి



**పరిగి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పరిగి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గాంధీజీ దేశ స్వాతంత్ర్య సాధనలో చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు.

సత్యం, అహింస సిద్ధాంతాలతో దేశ ప్రజలను చైతన్యపరిచిన మహాత్మా గాంధీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, రవి కుమార్, మీదిగడ్డ శ్రీనివాస్, ఆనేం ఆంజనేయులు, పూడూరు మాజీ జడ్పీటీసీ మేఘమాల ప్రభాకర్ గుప్తా, మాజీ కౌన్సిలర్ ఎదిరే కృష్ణ, నయీం అలాగే పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని గాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీవన్గి నాయకులు



**బషీరాబాద్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ జర్నప్ప, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవన్గి గ్రామానికి సంబంధించిన పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవరు అధైర్య పడవద్దని నేనున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జర్నప్ప బీఆర్ఎస్ నాయకులు దస్తయ్య గౌడ్, అంజిలప్ప, భీమప్ప, వార్డు సభ్యుడు ఈరప్ప చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ, శాస్త్రి జయంతి సందర్భంగా ఘన నివాళులు



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :** మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి హెచ్ ఏ ఎల్ పార్క్‌లో వారి చిత్రపటాలకు, గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యాగ్రహ మార్గం, లాల్‌బహదూర్ శాస్త్రి పాటించిన సరళత, దేశభక్తి, నిజాయితీ నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. దేశ ప్రజల ఐక్యత, అభివృద్ధి కోసం వారు అందించిన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## పోలీస్ లైన్ రసూల్‌పురలో ఘనంగా గాంధీ జయంతి

### గాంధీజీ ఆశయాలను ఆచరించాలి



**బోయిన్ పల్లి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వార్డు నంబర్-2 పోలీస్ లైన్ రసూల్‌పురలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దేవల్లపల్లి శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధన్‌రాజ్ తదితరులు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షఫ్మెడ్డి, ప్రవీణ్, నాగరాజ్, మహేష్, శ్రీనివాస్, షౌకత్, మనోజ్, ప్రవీణ్, సనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు
# ఇవ్వాలని గాంధీ విగ్రహం ముందు నిరసన





**నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లోని గాంధీ విగ్రహం ముందు జర్నలిస్టులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులు పోలంపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలపై నిరంతరం పోరాడుతున్న జర్నలిస్టులు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వాల నుంచి ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇస్తున్నా ఇప్పటి వరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలం, అలాగే హెల్త్ కార్డు లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు జర్నలిస్టులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె జిల్లా కమిటీ సభ్యులు పెంటమళ్ల కోటయ్య, సీనియర్ జర్నలిస్టు అత్తులూరి హనుమంతరావు,, నాయకులు రేగూరి శ్రావణ్ కుమార్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లేబోయిన ఉపేందర్,నంద్యాల శివాజీ, పంబారవి5, పి. సూర్య, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్రోద్యమంలో జాతిపిత
# సేవలు చిరస్మరణీయం ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి అక్టోబర్02(ప్రజా జ్యోతి)** స్వతంత్ర ఉద్యమంలో జాతిపిత మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయమని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా, పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ మంచి పాత్ర పోషించారని, స్వతంత్రం వచ్చేంతవరకు పోరాటాన్ని అదేవిధంగా కొనసాగించారని, ఆయన సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని పయనించాలని తెలిపారు. యావత్ భారతదేశం చెప్పుకునే విధంగా,సంఘటిత చేసి ముందుండి శాంతి, అహింస మార్గాలలో నడిపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ మల్ల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కొత్తూరు ఉపసర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, షరీఫ్, నరుకుల్ల అప్పారావు, రామారావు, కౌన్సిలర్లు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీజీ అడుగుజాడల్లో నడవడం అందరి బాధ్యత

• జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అహింస, సత్యం అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించి, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు కాలాతీతమైనవని, నేటి సమాజానికి ఆయన మార్గదర్శకత్వం ఎంతో అవసరమని అన్నారు. చెడును నిరోధిస్తూ, శాంతియుత మార్గంలో లక్ష్యాలను సాధించవచ్చని గాంధీజీ తన జీవితం ద్వారా నిరూపించారని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కనిన గ్రామ స్వరాజ్యం,పారిశుద్ధ్యం (స్వచ్ఛత) సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి రామూర్తి, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఫిరంగి, ఉప కోశాధికారి వేలాద్రి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశ కోసం గాంధీజీ, శాస్త్రీజీ
# చేపట్టిన అహింసా మార్గమే భారతావనికి ఆదర్శం

• రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి)** భారతదేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీలు చేపట్టిన అహింసా మార్గమే భారతావనికి ఆదర్శం, మార్గదర్శకం అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన జాతిపిత మహాత్మాగాంధీ, భారతదేశ మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా పాల్వంచ శాస్త్రిరోడ్డులోని గాంధీజీ, శాస్త్రీజీ ల విగ్రహాలకు శుక్రవారం వాసవిక్లబ్, వర్తక సంఘం నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. పాల్వంచ కార్పొరేషన్ 5 డివిజన్ హమాలీ కాలనీలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోలి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహాత్మాగాంధీ ఆశయాలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ లలితకుమారి, కాంగ్రెస్ నాయకులు నూకల రంగారావు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, జాలె జానకి రెడ్డి, కొండం వెంకన్న గౌడ్, ఎస్ఎ జలీల్, చీకటి కార్తీక్, మహీపతి రామలింగం, వై. వెంకటేశ్వరరావు, సాదం రామకృష్ణారావు, పెండ్యాల శ్రీనివాస్, నరిగె సుజాత, పెండ్యాల రోజాలక్ష్మి, గంధం నరసింహారావు, శ్వేత ప్రకాష్, నాంపల్లి వేణు, బ్యాంక్ ఆచార్యులు బృందం, సందు ప్రభాకర్, పైడిపల్లి మహేష్, పలువురు వర్తకసంఘం సభ్యులు, వాసవిక్లబ్ సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లకు గొడ్డలి.. అధికారుల పర్యవేక్షణేది?

• తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో యథేచ్ఛగా చెట్ల నరికివేత • అక్రమార్కులపై చర్యలేవీ?.. పచ్చదనం కరిగిపోతున్నా పట్టించుకోని యంత్రాంగం

**తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి అక్టోబర్ 2:** పచ్చదనం పరిరక్షణకు ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో చెట్ల నరికివేతపై స్థానికుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ఏళ్ల తరబడి పెరిగిన చెట్లను వివిధ కారణాలతో తొలగిస్తున్నా వాటిని అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు ఎక్కడున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామాల పరిసరాలు, రహదారుల వెంట, వ్యవసాయ భూముల సమీపంలో ఉన్న చెట్లను నరికివేస్తున్న ఘటనలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాల్సి ఉంది. చెట్ల తొలగింపునకు నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నాయా? అనుమతులు లేకుండా నరికివేస్తున్నారా? నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.చెట్లను అక్రమంగా నరికివేసి పచ్చదనాన్ని ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొందరు తమ స్వప్రయోజనాల కోసం చెట్లను తొలగిస్తే, మరికొందరు విలువైన కలప కోసం చెట్లను నరికే అవకాశం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి చర్యలకు అడ్డుకట్ట వేయకపోతే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పచ్చని సంపద క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.చెట్ల నరికివేతపై ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తోంది. అనుమతులు లేకుండా చెట్లు నరికినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు నరికిన ప్రాంతాల్లో తిరిగి మొక్కలు నాటించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.చెట్లు తగ్గిపోతే పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు ఉష్ణోగ్రతలు పెరిగే పరిస్థితులు ఏర్పడతాయి. గాలిలో తేమ తగ్గడం, నేలలో నీటి నిల్వ సామర్థ్యం పడిపోవడం, నేలకోత పెరగడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. పక్షులు, ఇతర జీవులకు ఆవాసాలు తగ్గిపోవడంతో జీవ వైవిధ్యంపైనా ప్రభావం పడుతుంది.ఇప్పటికే వాతావరణ మార్పుల ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో ఉన్న చెట్లను కాపాడుకోవడం మరింత అవసరమని పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వారు సూచిస్తున్నారు. ఒక్క చెట్టును నరకడానికి నిమిషాలు పట్టినా, అదే స్థాయిలో పెరిగిన చెట్టును తిరిగి సృష్టించడానికి ఏళ్లు పడుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉంది.

**అధికారుల తనిఖీలు.. ప్రజల భాగస్వామ్యం అవసరం**

తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో చెట్ల నరికివేతపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా చెట్లను నరికే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడంతో పాటు పచ్చదనం పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. చెట్లు ప్రభుత్వానివైనా, వ్యక్తిగత స్థలాల్లో ఉన్నవైనా పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర కీలకమే. అందువల్ల చెట్ల సంరక్షణను కేవలం ప్రభుత్వ బాధ్యతగా కాకుండా ప్రజల బాధ్యతగా కూడా భావించాల్సిన అవసరం ఉంది.

# అక్రమ మైనింగ్ పై ఉక్కుపాదం

• జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ • నిబంధనలు ఉల్లంఘించి ఖనిజాలు కొనుగోలు చేస్తే లైసెన్సుల రద్దు
• వెలుగుమట్ల ప్రాంతంలో అక్రమ మైనింగ్ పై తనిఖీలకు ఆదేశించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అక్రమ మైనింగ్ ను సహించేది లేదని, ఉక్కుపాదం మోపి, కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు.ఖమ్మం సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యుల ఆదేశానుసారం రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులచే ఉమ్మడిగా తనిఖీలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.వెలుగుమట్ల పార్కు సమీపంలోని ప్రైవేట్ వెంచర్ పట్టా భూముల్లో స్థానికంగా కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా బరైటీస్ ఖనిజాన్ని తవ్వుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు.చిన్న చిన్న గుంతలు తీసి,లభించిన బోల్డర్లను పగలగొట్టి (చిప్పింగ్ చేసి) ట్రాక్టర్ల ద్వారా పక్కనే ఉన్న మినరల్ డీలర్లకు అమ్ముతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కలెక్టర్ అన్నారు.మైనింగ్ అధికారులు,ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ తో కలసి అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి,తవ్వకాల కొలతలను నమోదు చేసుకున్నారని, ఈ అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న పట్టాదారులను, బాధ్యులను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేసినట్లు తెలిపారు. అక్రమ మైనింగ్కు పాల్పడిన వారిపై నోటీసులు జారీ చేసి, భారీగా పెనాల్టీలు విధించనున్నట్లు,నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఖనిజాన్ని కొనుగోలు చేసే మినరల్ డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

• జాతిపిత గాంధీ సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకం • జిల్లా కలెక్టర్ అంకిత్





**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 02,(ప్రజా జ్యోతి )** జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్తో కలిసి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల్లో అగ్రగణ్యుడైన మహాత్మా గాంధీజీ సత్యాగ్రహం, అహింసాయుత పోరాటం ద్వారా భారతదేశ స్వాతంత్ర్య సాధనకు మార్గం సుగమం చేశారని అన్నారు ,గాంధీజీ చూపిన ఆలోచనలు, సిద్ధాంతాలు కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచాయని,. గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరిస్తే సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అన్నారు. గాంధీజీ బోధనలు నేటి యువతకు ఎంతో ప్రేరణనిస్తాయని కలెక్టర్ అన్నారు . క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. తమ వృత్తి, వ్యక్తిగత జీవితం, సామాజిక బాధ్యతల్లో గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని , స్వచ్ఛత, పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా భావించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజాసేవలో పారదర్శకత, జవాబుదారీతనం, మానవతా విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గాంధీజీ జీవితం, ఆయన ఆచరించిన విలువలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీపీఓ సునీత, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి అనూష, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పెండింగ్
# నోటీసుల డెలివరీని తక్షణమే పూర్తి చేయాలి

• జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి)** జిల్లాలో ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో పెండింగ్లో ఉన్న నోటీసుల డెలివరీ, పత్రాల సేకరణ, ఫామ్-6, 7, 8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, తహసీల్దార్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 5,858 నోటీసులు సర్వ్ చేయాల్సి ఉండగా, ఐదు రోజులకు పైగా పెండింగ్లో ఉన్న 132 నోటీసులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. నోటీసుల డెలివరీలో భద్రాచలం, పాల్వంచ, మణుగూరు, పినపాక, అశ్వారావుపేట ప్రాంతాల్లో పెండెన్సీపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. భద్రాచలంలో 1,260, పాల్వంచలో 872, మణుగూరులో 716, పినపాక పరిధిలో 804, అశ్వారావుపేటలో 504 నోటీసులు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు వివరించారు. భద్రాచలంలో పెండింగ్ సంఖ్య అధికంగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించి నోటీసుల డెలివరీని వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నోటీసులు అందని ఓటర్లను పునఃసందర్శించి, అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పత్రాలు అందుబాటులో లేని ఓటర్లకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, పేదలు, నిరక్షరాస్యులు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్లు ప్రక్రియలో నష్టపోకుండా ప్రత్యేక సహకారం అందించాలని ఆదేశించారు. అవసరమైన చోట హెల్ప్డెస్క్లు ఏర్పాటు చేసి ప్రజలకు సహాయం అందించాలని తెలిపారు. భౌతిక హియరింగ్స్ నిర్వహించకుండా ఎన్నికల సంఘం సూచించిన విధానాలను మాత్రమే అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన ప్రక్రియను ఆన్లైన్ విధానంలో చేపట్టాలని తెలిపారు.ఎంత ప్రయత్నం చేసినప్పటికీ సంబంధిత ఓటర్ అందుబాటులోకి రాని సందర్భాల్లో బీఎల్ఓలు చేసిన ప్రయత్నాలను రికార్డు చేయాలని, నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పలుమార్లు ప్రయత్నించినా ఓటర్ను గుర్తించడం లేదా సంప్రదించడం సాధ్యం కాని సందర్భాల్లో నిబంధనల ప్రకారం స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసి కేసులను పరిష్కరించాలని సూచించారు. ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 దరఖాస్తుల పెండెన్సీని కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. 15 రోజులకు పైగా పెండింగ్లో ఉన్న 140 దరఖాస్తులు, 30 రోజులకు పైగా పెండింగ్లో ఉన్న 77 దరఖాస్తులు, 45 రోజులకు పైగా పెండింగ్లో ఉన్న 332 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఫామ్-6 దరఖాస్తులకు సంబంధించిన డిక్లరేషన్ను తప్పనిసరిగా సేకరించి, పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. అశ్వారావుపేట పరిధిలో ఫామ్-6, 7, 8లకు సంబంధించి 1,910 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు వివరించగా, వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని నియోజకవర్గాల్లో ఫారాల పెండెన్సీపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, ఎక్కువ కాలంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.బల్క్గా సమర్పించే ఫామ్-7 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ధృవీకరణ అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో సమర్పించే దరఖాస్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో అధికారులు తమ పరిధిలోని పురోగతిని కలెక్టర్కు వివరించారు. భద్రాచలం నియోజకవర్గంలో నోటీసుల డెలివరీ సుమారు 95 శాతం, కొత్తగూడెం పరిధిలో 97 శాతం, అశ్వారావుపేటలో 96.2 శాతం పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన నోటీసుల డెలివరీని కూడా ప్రత్యేక బృందాలతో వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నోటీసుల డెలివరీ, పత్రాల సేకరణ, ఫామ్-6, 7, 8 దరఖాస్తుల పరిష్కారంపై రోజువారీ పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఎన్నికల సంఘం తదుపరి సమీక్షకు ముందే పెండింగ్ అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్-2026 ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా, సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## గాంధీ జయంతి, ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఘనంగా సేవా కార్యక్రమాలు

ఎల్బీనగర్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) : గాంధీ జయంతి మరియు 23వ ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ దోమలగూడలోని ఏ.వి. కాలేజీలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస హాస్పిటల్, సంతోష్ నగర్ వైద్య





బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు, సీనియర్ సిటిజన్స్ హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఏ గవర్నర్ ఎల్ ఎన్ . డాక్టర్ సురేష్ జగ్నని హాజరై విజయవంతం చేశారు.

ఈ హెల్త్ క్యాంప్లో భాగంగా ఆర్థోపెడిక్ బోన్ స్ట్రెంగ్త్ అసెస్మెంట్, ఫిజీషియన్ కన్సల్టేషన్ నిర్వహించి, పాల్గొన్న సీనియర్ సిటిజెన్స్ కి అవసరమైన వైద్య సలహాలు, చికిత్సా సూచనలు అందించారు. లయన్ డాక్టర్ బండారు ప్రభాకర్ చైర్పర్సన్ మరియు స్పాన్సర్గా నిర్వహించిన బతుకమ్మ వేడుకలను లయన్ డీఆర్ . బండారు సుజాత , లయన్ శేఖర్ ప్రత్యేకంగా సహకరించారు. అనంతరం అందించిన

బహుమతుల స్పాన్సర్లుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ ప్రెసిడెంట్ మరియు వెంకటేశ్వర్ రెడ్డి (ఎస్ ఎన్ కార్ డెకర్స్ చంపాపేట్ యజమాని )సెక్రెటరీ లయన్ మనిషా సింగ్– , కోశాధికారి లయన్ నవీన్ సహకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వృద్ధుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా వారికి అండగా నిలవడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి , సినియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కళ్యాణ్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ గంగాధర్, ఆసుపత్రి వైద్యులు, లయన్ ప్రమోద్ సింగ్ , లయన్ రమా రెడ్డి, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

– సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆచరించాలి
– కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను వికారాబాద్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి,






అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తూ గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, మెప్మా రవికుమార్, గ్రౌండ్ వాటర్ రవి, సెక్షన్ సూపరింటెండెంట్ భరత్, రమేష్, సీసీలు నరేందర్, రామకృష్ణతో పాటు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం

మొదటిపేజీ తరువాయి..

అహింసనే ఆయుధంగా మలచి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ మానవాళికి సత్యం, శాంతి, మానవత్వం నేర్పిన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్ర ప్రదర్శనను గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. అనంతరం డిజిటల్ మ్యూజియాన్ని



గవర్నర్తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా పాలనకు ఆయన ఆశయాలే కీలకమని వివరించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని సీఎం ట్వీట్ చేశారు. గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ నేతృత్వంలో ఎల్బీ స్టేడియంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 1157 చరకాలను గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ ప్రదర్శించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకటస్వామి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ హాజరయ్యారు. గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ను ప్రత్యేకంగా పరిశీలించారు.

# జిల్లా జైలులో ఘనంగా ఖైదీ ల సంక్షేమ దినోత్సవం

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి) ఖైదీల సంక్షేమం, సంరక్షణే ప్రభుత్వ ధ్యేయని జిల్లా కలె క్టర్ రాజర్షిషా అన్నారు. శుక్ర వారం జాతిపిత



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా జైలులో నిర్వ హించిన ఖైదీల సంక్షేమ దీ నోత్సవ కార్యక్రమానికి వరం గల్ రేంజ్ ప్రిజన్స్ డి.ఐ.జి. ఎం. సంపత్, ఎస్పీ అఖిల్ మహా జన్ లతో కలిసి ఆ యన ముఖ్య అతిథిగా హా జరై కార్యక్రమాన్ని జ్యోతి వె లిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా గాం ధీ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ, జైళ్ల లోని ఖైదీల పునరావాసం, వారి లో సానుకూల పరివర్త న తీ సుకురావడానికి అధి కారులు నిరంతరం కృషి చే యాలని అన్నారు. క్షణికావే శం లో చేసిన తప్పుల వల న కుటుంబాలకు దూరంగా ఉండడమే కాకుండా మాన సికంగా, ఆర్థికంగా నష్టపో వడం జరుగుతుం దని వెల్ల డించారు. ప్రతి రోజు యోగ, పుస్తక పఠనం వంటివి దిన చర్యగా మార్చుకోవాలని పి లుపునిచ్చారు. జైలు జీవి తం ఖైదీల జీవితాల్లో మా ర్పునకు వేదిక కావాలని, స త్ప్రవర్తనతో సమాజంలో



మెలగాలని సూచించారు. వరంగల్ రేంజ్ ప్రిజన్స్ డి. ఐ.జి. ఎం. సంపత్ మాట్లా డుతూ, ఖైదీలలో నైతిక విలువలను పెంపొందించ డానికి, వారు సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్ద డానికి జైలు అధికారులు చేస్తున్న సేవలను కొనియా డారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరస్థుల పునరావా సంలో పోలీసు, జైళ్ల శాఖల సమన్వయం ఎంతైనా అవ సరమని అన్నారు. అనంత రం ఖైదీల సంక్షేమ దినోత్స వాన్ని పురస్కరించుకొని ని ర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఖైదీలకు ముఖ్య అతిథులు బహుమ తులు అందజేశారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా జైలు సూ పరింటెండెంట్ పి. గోపిరెడ్డి, డిఎంహెచ్ఓ సాధన, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. హుస్సేన్, జైల ర్ ఎన్. చంద్రశేఖర్, ఖైదీలు, జైలు అధికారులు, సిబ్బం ది,తదితరులు పాల్గొన్నా రు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

నటులు షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా, సంగీత దర్శకుడు విశాల్ దద్లానీ కూడా పాల్గొని మద్దతు తెలిపారు. రాజకీయ పార్టీలు శివసేన , మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన పార్టీలు కూడా నిరసనకు తమ మద్దతు ప్రకటించాయి. నిరసనకారుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీజేపీ నాయకుడు అభిజిత్ దీప్కే, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అసమర్థంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు జరిగిన 2 నెలల వ్యవధిలోనే మరోసారి తాము నిరసన చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. మరోవైపు సీఈసీ తప్పక రాజీనామా చేయాల్సిందేనని, నేర విచారణ ఎదుర్కోవాల్సిందేనని దాదర్లో జరిగిన నిరసనలో సీజేపీ నాయకుడు అజింక్యా శిందే డిమాండ్ చేశారు. ఇంకా దిల్లీ పోలీసులు మళ్లీ క్రూరంగా ప్రవర్తించారని, మారండి లేకపోతే తామే మారుస్తామని సీజేపీ నాయకుడు సౌరవ్ దాస్ హెచ్చరించారు. అంతకుముందు అక్టోబర్ 2న శివాజీ పార్క్లో మధ్యాహ్నం 4 గంటలకు నిరసన చేపడతామని సీజేపీ ముందుగానే హెచ్చరించింది. పోలీసుల నుంచి అనుమతి లభించకపోయినప్పటికీ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చింది. నిరసన నేపథ్యంలో శివాజీ పార్క్ పరిసరాల్లో భారీగా పోలీసులు, భద్రతా సిబ్బందిని మోహరించారు. సమీపంలోని దాదర్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలోనే యువత శివాజీ పార్క్ వద్ద నిరసన ప్రాంతానికి చేరుకుంది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ త్రివర్ణ పతాకాలతో పాటు వివిధ ప్లకార్డులను ప్రదర్శించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. 2025 ఓటర్ల జాబితాను మార్చకుండా నిలిపివేయాలని కోరుతోంది. ఇటీవల ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి– సర్ ప్రక్రియ సంబంధించి కొన్ని నిర్ణయాలు, ఉత్తర్వులపై 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఈ నివేదికల ఆధారంగానే పలు ప్రతిపక్ష పార్టీలతో పాటుగా సీజేపీ కూడా సీఈసీ రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తోంది. అయితే మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణల్ని ఖండించింది. సర్ ప్రక్రియ సహా ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలన్నీ ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ ఏకగ్రీవంగానే తీసుకున్నవని స్పష్టం చేసింది.సీజేపీ చేపట్టిన నిరసనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఎన్నికల సంఘం కమిషనర్లు ఇప్పటికే అన్ని అనుమానాలకు వివరణ ఇచ్చారని, ప్రతిపక్షాలు నకిలీ కథనాలు వ్యాప్తి చేస్తున్నాయని, దీనిని ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. మరోవైపు మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నేత ఆశిష్ షెలార్ కూడా సీజేపీ నిరసనలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఆందోళనలను రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. సర్ ప్రక్రియపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే న్యాయపరంగా, రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోవాలని, వీధుల్లోకి వచ్చి అరాచకం సృష్టించడం సరికాదన్నారు.

మరోవైపు ముంబైలో శుక్రవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఓవైపు నిరసనలు చేపట్టగా, మరోవైపు ఆ పార్టీకి వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ట్ ముంబై' బృందం కౌంటర్ ప్రదర్శన నిర్వహించింది. ఈ పోటాపోటీ ఆందోళనల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ జయంతి సందర్భంగా సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలకు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, ముంబైలోని శివాజీ పార్క్ పరిసర ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. తమ నిరసనకు ప్రజలు మద్దతు ప్రకటించాలని పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ విజ్ఞప్తి చేశారు. వీరికి ప్రతిగా జెన్ నెక్స్ట్ ముంబై సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఒక నిరసనకారుడు మాట్లాడుతూ, "అభిజీత్ దీప్కే వంటి వ్యక్తులు రాజ్యాంగాన్ని అస్థిరపరచాలని చూస్తున్నారు. కానీ రాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో, ఎలా గౌరవించాలో మాకు తెలుసు. అందుకే మేం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నాం. కాక్రోచ్ జనతా పార్టీ వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం" అని స్పష్టం చేశారు. ఈ పోటాపోటీ ప్రదర్శనల ప్రభావంతో సోషల్ మీడియాలోనూ ఇరు వర్గాల మద్దతుదారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కొందరు జెన్ నెక్స్ట్ మద్దతుదారులు సీజేపీ సభ్యులను 'దిమాగీ నక్సల్స్'గా అభివర్ణించగా, జెన్ నెక్స్ట్ నిరసనల వెనుక బీజేపీ హస్తం ఉందని సీజేపీ వర్గాలు ఆరోపించాయి. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు, భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా సీజేపీ చేస్తున్న ప్రచారం ఏ స్థాయిలో విభేదాలకు దారితీసిందో ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి.

### సర్ విచారణ మీ ఇంటి వద్దకే..

మొదటిపేజీ తరువాయి..

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలు సమర్పించడానికి కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు.ఇకపై సాధారణంగా ఓటర్లను విచారణ కోసం కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్లైన్ విధానంలో నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త ఓటరు నమోదు కోసం ఫారం–6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం–6, ఫారం–7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఫారం–6, పెండింగ్ నోటీసులు, ఫారం–7, ఫారం–8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ ఆదేశించారు. ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ఇక తాజా ఆదేశాలతో విచారణకు రాని వారి ఇళ్లకు నేరుగా బీఎల్ వోలు వెళ్లి కావాల్సిన డాక్యుమెంట్స్ తీసుకోవాలని సూచించారు. మరోవైపు ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో ఫిర్యాదులు, అభ్యంతరాలకు గడువు దగ్గర పడుతున్నా ప్రజల నుంచి స్పందన నామమాత్రంగానే కనిపిస్తోంది. వీటిలో ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం–6కు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని రాష్ట్ర ఎన్నికల అధికారులు అంచనాలు వేసినా, అవన్నీ తారుమారయ్యాయి. తెలంగాణలో సర్ సర్వేలో భాగంగా ఏఎస్డీడీ (మృతి చెందిన, చిరునామాలో సంబంధిత వ్యక్తులు లేకపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, డూప్లికేట్) వంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం 73.39 లక్షల మంది ఓట్లను తొలగించిన విషయం తెలిసిందే. ఆ ఓట్లలో చాలా వరకు ఎలాంటి విచారణ లేకుండా ఏఎస్డీడీ జాబితాలో చేర్చి, వారిని జాబితా నుంచి తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. రాజకీయ పార్టీలు కూడా ఓట్ల తొలగింపు అంశంపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఇలాంటి పరిస్థితులు ఎదురైన నేపథ్యంలో మళ్లీ ఫారం–6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారులు పిలుపునిచ్చారు. అయితే ఓటర్ల జాబితా నుంచి తొలగిన వ్యక్తులంతా పెద్ద మొత్తంగా దరఖాస్తులు నమోదు చేసుకుంటారని ఎన్నికల అధికారులు భావించారు. కాగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. నిజానికి ఈ నెల 7 వరకు మాత్రమే ఫారం– 6, 7, 8 దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది. అయితే గాంధీ జయంతి, వారాంతం సెలవులు పోనూ మిగతా మూడు, నాలుగు రోజుల్లో భారీ ఎత్తున దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. దీనిలో ముఖ్యంగా ఫారం–6కు గురువారం వరకు 4.43 లక్షల దరఖాస్తులు అందాయి.

# విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్..

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో హరేకృష్ణ మూవ్మెంట్ ఫౌండేషన్తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు అధికారిక ఒప్పందం కుదుర్చుకున్నాయి. నాగర్కర్నూల్ సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణం కోసం జున్నా సోలార్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును అందించారు. వికారాబాద్ వంటశాల కోసం చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల విరాళం చెక్కును సీఎం చేతుల మీదుగా ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీకి అందజేశారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల శారీరక ఎదుగుదల, చదువులో ప్రగతిని నిరంతరం పరిశీలించడానికి డిజిటల్ హెల్త్ రికార్డులను నిర్వహిస్తారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని అరికట్టి పాఠశాలల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పరిశుభ్రమైన వాతావరణంలో వేడివేడిగా సిద్ధమయ్యే అల్పాహారాన్ని ప్రత్యేక వాహనాల్లో నేరుగా బడులకు తరలిస్తారు. ఈ మహత్తర కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థలు కూడా పెద్దపీట వేస్తున్నాయి. హరేకృష్ణ మూవ్మెంట్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో వంటశాలల నిర్మాణం వేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా నాగర్కర్నూల్ సెంట్రల్ కిచెన్ కోసం రూ. 5.17 కోట్లు, వికారాబాద్ యూనిట్ కోసం రూ. 4 కోట్లు విరాళంగా అందించేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది.



### త్వరలో ఆర్టీసీలో 4,538 పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి..

శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై ఉన్న పనిభారం తగ్గించడంతో పాటు ఆర్టీసీ సేవలను మరింత బలోపేతం చేసేందుకు నియామకాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. టీజీఎస్ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఆర్థిక, సర్వీస్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆర్టీసీలో సిబ్బంది కొరత కారణంగా ఇప్పటికే ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో 4,538 పోస్టుల నియామక ప్రక్రియను త్వరలో పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కొత్త సిబ్బంది అందుబాటులోకి వస్తే డిపోలు, బస్సుల నిర్వహణతో పాటు ఇతర విభాగాల్లోనూ ఉద్యోగులపై భారం తగ్గే అవకాశం ఉంటుంది.

## ఆసియా క్రీడల్లో భారత్ కు మరో స్వర్ణం..

మొదటిపేజీ తరువాయి..

భారత జట్టు 1–0 తేడాతో చైనాపై గెలుపొందింది. ఆట తొలి క్వార్టర్లోనే లాల్రెమ్సియామి హ్మార్జోతే అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి భారత్కు ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత చైనా గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, భారత రక్షణ శ్రేణి గోడలా నిలిచింది. ముఖ్యంగా, గోల్ కీపర్ సవితా పూనియా ఒక కీలకమైన పెనాల్టీ స్ట్రోక్ను అడ్డుకుని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. చివరి నిమిషం వరకు ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత అమ్మాయిలు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. భారత మహిళల హాకీ జట్టుకు ఆసియా క్రీడల్లో ఇది రెండో స్వర్ణం మాత్రమే. చివరిసారిగా 1982లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా గేమ్స్లో భారత్ స్వర్ణం సాధించింది. మళ్లీ ఇన్నేళ్లకు ఆ ఘనతను పునరావృతం చేసింది. ఈ విజయంతో భారత జట్టు 2028లో జరగనున్న లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్కు నేరుగా అర్హత సాధించడం మరో విశేషం. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఫైనల్కు ముందు



సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 2–0 తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ చారిత్రాత్మక విజయంపై క్రీడా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. కాగా, తాజా స్వర్ణంతో ఈ ఆసియా క్రీడల్లో భారత్ బంగారు పతకాల సంఖ్య 16కి పెరిగింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967